మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 41 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం - 07 - ఫిబ్రవరి- 2025

ఉప ఎన్నికలపై కేటీఆర్ షాకింగ్ కామెంట్స్

- పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు
- యూజీసీ నిబంధనలు మార్చడంపై తమ అభ్యంతరాలు తెలియజేస్తూ ఒక విజ్ఞప్తి అందజేశామని కేటీఆర్
- ఢిల్లీలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిశామని

ఢిల్లీ: ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.

తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు!

- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటుతున్నా మంత్రివర్గ విస్తరణ
- ఈ భేటీకి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు.
- ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్ గాంధీతో రాష్ట్ర నేతలు భేటీ కానున్నారు.
- ఈ భేటీలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై చర్చించే అవకాశం ఉన్నట్టు సమాచారం.

వివరాలు 2లో..

హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారైనట్లు సమాచారం. సాయంత్రం ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలు వెళ్లనున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్సీ, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు ఇంకో ఒకరిద్దరు నేతలు ఢిల్లీకి వెళ్లనున్నారు. రేపు(శుక్రవారం) ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్ గాంధీతో రాష్ట్ర నేతలు భేటీ కానున్నారు.

కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ఇంటర్ బోర్డు

- తెలంగాణలో ప్రారంభమైన ఇంటర్ ఎగ్జామ్స్ హడావుడి
- ప్రాక్టికల్ ఎగ్జామ్స్ జరుగుతున్న సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు
- థియరీ ఎగ్జామ్స్ జరిగే సెంటర్లో కూడా కెమెరాలు ఏర్పాటు చేస్తామన్న ఇంటర్ బోర్డు



తెలంగాణలో ఇంటర్ పరీక్షల హడావుడి ప్రారంభమయింది. ప్రాక్టికల్ ఎగ్జామ్స్ మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఎగ్జామ్ సెంటర్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ప్రాక్టికల్స్ జరుగుతున్న సెంటర్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. 417 కాలేజీల్లో అద్దెకు సీసీ కెమెరాలు తీసుకున్నారు. కొన్ని కార్పొరేట్ కాలేజీల్లో ఇప్పటికే కెమెరాలు ఉన్నాయి. సీసీ కెమెరాల ఏర్పాటును వ్యతిరేకిస్తున్న కాలేజీలకు పరీక్ష కేంద్రాలు ఇవ్వడం లేదు. 90 శాతం సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. ఎగ్జామ్ సెంటర్లను కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. థియరీ ఎగ్జామ్స్ లో కూడా సీసీ కెమెరాలు ఉంటాయని తెలిపారు. థియరీ ఎగ్జామ్స్ సమయంలో పేపర్ ఓపెన్ చేసే రూమ్ లో, సెంటర్ ఎంట్రన్స్ లో, కారిడార్ లో, గ్రౌండ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

భారత బౌలర్ల మాయాజాలం.. 248 పరుగులకే ఇంగ్లండ్ ఆలౌట్

నాగ్‌పూర్ విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరుగుతున్న తొలి వన్డేలో భారత్ 47.4 ఓవర్లలో ఇంగ్లాండ్ జట్టును 248 పరుగులకే ఆలౌట్ చేసింది. ఈ క్రమంలో అరంగేట్ర ఆటగాడు హర్షిత్ రాణా, ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా చెరో మూడు వికెట్లు పడగొట్టి వావ్ అనిపించారు. తన తొలి మ్యాచ్‌లో ఒక ఓవర్‌లో 26 పరుగులు ఇచ్చిన తర్వాత,

అమరావతిలో పనులకు అభ్యంతరం లేదన్న కేంద్ర ఎన్నికల సంఘం

- ఏపీలో ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు
- అమల్లో ఉన్న కోడ్ పనులకు అనుమతి కోరుతూ ఈసీకి లేఖ రాసిన సీఆర్డీఏ
- అనుమతి ఇస్తూ తిరిగి లేఖ రాసిన ఈసీ

జగన్‌కు అసెంబ్లీని ఎదుర్కొనే ధైర్యం లేదు

అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ కలలు కనడంలో ఇబ్బంది లేదని చెప్పారు. కలలను నిజం అనుకోవడంలోనే ఇబ్బంది ఉందన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ లాగా మరో 15 ఏళ్లు కలలు కంటూ జగన్ ఉంటారని విమర్శించారు. జగన్ ఆ మాత్రం కలలు కనకపోతే ఆయనకు, కేడర్‌కు నిద్ర పట్టదని ఎద్దేవా చేశారు. మనస్సుకు సర్ది చెప్పుకోవడానికి , కేడర్‌కు నమ్మకాన్ని నింపడానికి జగన్ ప్రయాస పడుతున్నారని అన్నారు.

అప్పుడు పర్వాలేదు.. కానీ ఇప్పుడు ఊరుకునేది లేదు.. మంత్రులకు సీఎం క్లాస్

- కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో వేరుగా భేటీ అయిన ముఖ్యమంత్రి..
- అందరూ గేర్ మార్చాలని.. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు సీఎం.
- అన్ని పథకాలపై ప్రజల నుంచి ప్రభుత్వానికి మంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందన్నారు.
- వైసీపీ అధికారంలోకి రాకముందు ఉన్న విధానాన్నే అనుసరించాలని మంత్రులకు ముఖ్యమంత్రి



వివరాలు 2లో..

అమరావతి, ఫిబ్రవరి 6: కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో వేరుగా భేటీ అయిన ముఖ్యమంత్రి.. పలు కీలక అంశాలను పేర్కొన్నారు. అందరూ గేర్ మార్చాలని.. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు సీఎం. మంత్రుల ఫైల్స్ క్లియరెన్స్‌పై పెర్ఫార్మెన్స్‌ను సీఎం చదివి వినిపించారు. మొదటి ఆరునెలలు పర్వాలేదని.... ఇక ఊరుకునేది లేదన్నారు. ఫైల్స్ క్లియరెన్స్‌లో సాక్షాత్తు ముఖ్యమంత్రి 3వ స్థానంలో ఉన్నారు. "శాఖలపరంగా ఇక మీరు పెర్ఫార్మెన్స్ పెంచాలి. అందరు గేర్ అప్ కావాలి. కేంద్ర బడ్జెట్ వచ్చింది.. మార్చ్‌లో మన బడ్జెట్ వస్తుంది. ఢిల్లీలో వివిధ శాఖల్లో మిగిలిపోయిన బడ్జెట్ ఉంటుంది.. ఆ నిధులను మనం తెచ్చుకోవాలి" అని సూచించారు.

ప్రజల నుంచి మంచి స్పందన...

సచివాలయం సిబ్బందిలో

డబుల్ వర్క్ చేయాల్సి వస్తోంది.. మంత్రి నిమ్మల ఆగ్రహం

- ఏపీలో ముఖ్యమంత్రి చేయని విధ్వంసం గత ఐదేళ్లలో జరిగిందన్నారు.
- రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే శక్తి ఇరిగేషన్ శాఖకే ఉందని
- వైసీపీ భ్రష్టుపట్టించిందని మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం
- ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాధాన్యత ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

ఢిల్లీ ఫలితాలపై ఆప్ లెక్కలివే..

- మెజార్టీ సంస్థలు ఢిల్లీ అసెంబ్లీలో మెజార్టీ మార్క్‌ను బీజేపీ చేరుకుంటుందని
- పోలింగ్ ముగిసిన కొద్దిసేపటికే పలు సంస్థలు ఢిల్లీ ఫలితాలపై తమ అంచనాలు
- ఉచిత హామీలను అన్ని పార్టీలు ఇవ్వడంతో హామీల ఆధారంగా ప్రజలు ఓట్లు వేయనట్లు తెలుస్తోంది.

ఢిల్లీలో 70 శాసనసభ స్థానాలకు ఎన్నికలు ముగిశాయి. ఫిబ్రవరి8వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది. పోలింగ్ ముగిసిన కొద్దిసేపటికే పలు సంస్థలు ఢిల్లీ ఫలితాలపై తమ అంచనాలను ప్రకటించాయి. మెజార్టీ సంస్థలు ఢిల్లీ అసెంబ్లీలో మెజార్టీ మార్క్‌ను బీజేపీ చేరుకుంటుందని వెల్లడించాయి. రెండు నుంచి మూడు సర్వే సంస్థలు మాత్రం ఆప్ అధికారానికి అవసరమైన మెజార్టీ సీట్లు సాధిస్తుందని తెలిపింది. మరోవైపు కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపించలేదని, ఇండిపెండెంట్ల ప్రభావం కనిపించలేదని సర్వే సంస్థలు అంచనావేశాయి. పోటీ బీజేపీ, ఆప్ మధ్యనే కొనసాగిందని, అయినప్పటికీ కొన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి భారీగా ఓట్లు వచ్చే అవకాశం ఉందని సర్వే సంస్థలు తెలిపాయి. ఢిల్లీ ఓటర్లు ఎవరివైపు మొగ్గుచూపారనే విషయంలో స్పష్టత లేనప్పటికీ మహిళలు ఆప్ వైపు,

భారత అక్రమ వలసదారుల తరలింపుపై అమెరికా స్పందన

- 104 మందిని ఎయిర్ ఫోర్స్ విమానంలో భారత్ కు డిపోర్ట్ చేసిన అమెరికా
- దేశ భద్రత కోసం ఇమ్మిగ్రేషన్ చట్టాలను అమలు చేయడం అవసరమన్న అమెరికా
- అది తమ దేశ విధానమని స్పష్టీకరణ

ఢిల్లి : అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారత వలసదారులను ఆ దేశం వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. మన దేశానికి చెందిన 104 మంది అక్రమ వలసదారులతో అమెరికా నుంచి బయలుదేరిన యూఎస్ ఎయిర్ ఫోర్స్ విమానం సీ-17 నిన్న మధ్యాహ్నం అమృత్ సర్ కు చేరుకుంది. మరోవైపు వలసదారులకు క్రిమినల్స్ మాదిరి సంకెళ్లు వేసి

పాయింట్ టు పాయింట్.. పట్టపగలే కాంగ్రెస్‌కు చుక్కలు చూపించిన మోదీ

- మా విధానాలలో "నేషన్ ఫస్ట్" అనే స్ఫూర్తిని పరిగణించామని
- ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని రాజ్యసభలో ధన్యవాద తీర్మానంపై చర్చి
- కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయాలు అందరినీ మోసం చేశాయని మోదీ వ్యాఖ్యానించారు.

సమాజంలో కాంగ్రెస్ కులమత ద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్రమంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని రాజ్యసభలో ధన్యవాద తీర్మానంపై చర్చించిన క్రమంలో పేర్కొన్నారు. మా విధానాలలో "నేషన్ ఫస్ట్" అనే స్ఫూర్తిని పరిగణించామని పేర్కొన్నారు. 2014 తర్వాత దేశం ఒక కొత్త నమూనాను చూసిందని చెప్పారు. కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయాలు అందరినీ మోసం చేశాయని మోదీ వ్యాఖ్యానించారు.

బాబా సాహెబ్ ఆలోచనలు..

మేము బాబా సాహెబ్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లి పేదలకు సహాయం చేశామని మోదీ అన్నారు. కాంగ్రెస్ దానిని గతంలో తీవ్రమైన సంక్షోభంగా మార్చిందని గుర్తు చేశారు.

ఏపీ క్యాబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ భేటీ
- సమావేశం వివరాలు మీడియాకు తెలిపిన మంత్రి పార్థసారథి
- రిజిస్ట్రేషన్ల కోసం అడ్వాన్స్ టైమ్ స్లాట్
- రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద డైనమిక్ క్యూ మేనేజ్ మెంట్

వివరాలు 2లో..

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ముగిసిన అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు తెలిపారు. ఏపీ నాలెడ్జ్ సొసైటీ కెపాసిటీ బిల్డింగ్-2025కి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. గతంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం ఉండేదని, ఇప్పుడు కేంద్రం పాలసీలకు తగినట్టు ఏపీ రాజధాని అమరావతిలో అలాంటి సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా పారిశ్రామికవేత్తలను ఆదుకునేలా ఎంఎస్ఎంఈ విధానంలో మార్పులకు ఆమోదం లభించిందని తెలిపారు

అప్పుడు పర్వాలేదు.. కానీ ఇప్పుడు ఊరుకునేది లేదు.. మంత్రులకు సీఎం క్లాస్

ఐదుగురికి ఎంపిక చేసి ఒక్కో మండలానికి ఒక్కొక్కరిని పెట్టుకోవాలని.. వీళ్ళకు ఒక ప్రొఫెషనల్ ఉంటారని.. వీళ్ళకు ఒక స్పెషల్ ఆఫీసర్ ఉంటారని తెలిపారు. వీళ్లు జీఎస్‌డీపీపై దృష్టి కేంద్రీకరిస్తారని తెలిపారు. వాట్స్ అప్ గవరెన్స్‌కు మంచి స్పందన వస్తుందని అన్నారు. రెగ్యులర్‌గా సర్వేలు చేయిస్తున్నానని.. అన్ని పథకాలపై ప్రజల నుంచి ప్రభుత్వానికి మంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందన్నారు. దీనిని ఇంకా మరింత పెంచుకోవాలని చెప్పారు. ఈ ఏడాది విద్యాసంవత్సరం ప్రారంభంకాక ముందే తల్లికి వందనం నిధులు వేస్తామని.. అలాగే డీఎస్సీ నియామకాలను కూడా పూర్తి చేస్తామని చెప్పారు. ద్రవ్యోల్బణంపై ఆర్థికశాఖ మంత్రి ఆధ్వర్యంలో ఉన్న కమిటీ రెగ్యులర్‌గా మానిటరింగ్ జరిగాలన్నారు. దావోస్‌లో గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ ఎనర్జీతో పాటు వివిధ అంశాలపై మంచి ఫీడ్ బాక్ వచ్చింది.. మన బ్రాండ్ ఇమేజ్ బాగుందని మంత్రులకు సీఎం చెప్పారు.

జగన్‌కు మతి భ్రమించింది.. పయ్యావుల విసుర్లు

ఆ భయం అక్కర్లేదు..

అయితే యూఎస్ నుంచి తెలుగు వాళ్లు వెనక్కు పంపుతున్నారు కదా అని మంత్రులు ప్రశ్నించారు. అయితే భయం అక్కర్లేదని.. తెలుగు వాళ్లకు పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చని.. అందరికి వీసాలు ఉన్నాయని తెలిపారు. ఆప్షోర్స్ ద్వారా కాకుండా ఔట్ సోర్సింగ్ సిబ్బందిని శాఖల వారీగా ఎవరికి వారు ఏజెన్సీల ద్వారా రిక్రూట్ చేసుకోమని సీఎం చెప్పారు. వైసీపీ అధికారంలోకి రాకముందు ఉన్న విధానాన్నే అనుసరించాలని మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

జగన్‌కు అసెంబ్లీని ఎదుర్కొనే ధైర్యం లేదు

జగన్ కలలు కల్లలుగానే మిగిలి పోతాయని విమర్శించారు. ప్రతిపక్ష హోదాపై గత శాసనసభలో ఏం చెప్పారో గుర్తుంచుకోవాలని అన్నారు. జగన్‌కు అసెంబ్లీనీ ఎదుర్కొనే ధైర్యం లేకనే ఇలా మాట్లాడుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు.

అసెంబ్లీ ప్రక్షాళన అయిపోయింది: ఎమ్మెల్సీ ఆశోక్ బాబు

అసెంబ్లీ ప్రక్షాళన అయిపోయింది... ఇంకా కౌన్సిల్ ప్రక్షాళన మాత్రమే మిగిలి ఉందని ఎమ్మెల్సీ ఆశోక్ బాబు తెలిపారు. ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న నామినేషన్ ర్యాలీలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీ వేదికగా చంద్రబాబును అవమానించిన తీరు, అసెంబ్లీ జరిగిన విధానాన్ని ప్రజలు గమనించారని అన్నారు. ఇది కౌరవ సభ రాను.. గౌరవ సభ అయితేనే వస్తానని చంద్రబాబు చెప్పడం.. ఆయనను నమ్మి ప్రజలు 164 సీట్లతో అత్యధిక మెజార్టీతో గెలిపించారని గుర్తుచేశారు. గత ప్రభుత్వం ముద్దాయిలను, నిందితులను, రౌడీషీటర్లను, మహిళలను అపహస్యం చేసిన వారిని ఎమ్మెల్సీగా నియమించిందని విమర్శించారు. వాళ్లు వినేది లేదు.. చెప్పేది లేదు.. ఎవరైనా మాట్లాడితే మొత్తం అందరూ నిలబడి ఇబ్బందులకు గురి చేయడం తప్ప.. వారు చేసేది ఏమి లేదని చెప్పారు. అసెంబ్లీ ఏ రకంగా ప్రక్షాళన అయిందో.. కౌన్సిల్ కూడా అ రకంగా ప్రక్షాళన జరిగితేనే ప్రభుత్వం సజావుగా సాగుతుందని ఎమ్మెల్సీ అశోక్ బాబు పేర్కొన్నారు.

అమరావతిలో పనులకు అభ్యంతరం లేదన్న కేంద్ర ఎన్నికల సంఘం

అమరావతి : ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ఎన్నికల సంఘం తియ్యని కబురు చెప్పింది. అమరావతిలో పనులకు అభ్యంతరం లేదని ఈసీ స్పష్టం చేసింది. ఈ మేరకు టెండర్లు పిలిచేందుకు అనుమతి ఇస్తూ సీఆర్డీఏకి ఈసీ లేఖ రాసింది. ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా సీఆర్డీఏ రాసిన లేఖకు స్పందనగా ఈసీ తాజాగా లేఖ పంపింది. ఫిబ్రవరి 27న రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. కృష్ణా-గుంటూరు, తూర్పుగోదావరి-పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేషన్ స్థానాలకు... విజయనగరం-శ్రీకాకుళం-విశాఖపట్నం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవలే షెడ్యూల్ కూడా విడుదలైంది.

ఉప ఎన్నికలపై కేటీఆర్ షాకింగ్ కామెంట్స్

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది, వారిపై అనర్హత వేటుపడాలని చెప్పారు. అదే అంశంపై న్యాయం నిపుణులతో చర్చిస్తామని అన్నారు. సాయంత్రం ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరుతానని తెలిపారు. కేసీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిశామని చెప్పారు. యూజీసీ నిబంధనలు మార్చడంపై తమ అభ్యంతరాలు తెలియజేస్తూ ఒక విజ్ఞప్తి అందజేశామని కేటీఆర్ తెలిపారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజాస్వామ్య హక్కులను హరించేలా కొన్ని నిబంధనలు ఉన్నాయని అన్నారు. గవర్నర్లకు అధికారాలు కట్టబెడుతూ రాష్ట్రాల పరిధిలోని యూనివర్సిటీల్లోని నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వ పాత్ర లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. వైస్ ఛాన్స్‌లర్ ఎంపికలో నిపుణులు ఉండేలా పారదర్శకంగా ఉండాలని సూచించామని అన్నారు. తమ అభిప్రాయాలు యూజీసీకి సైతం చెప్పామన్నారు. మరో మంత్రి నితిన్ గడ్కరీను కూడా కలిసి సిరిసిల్లతో ముగుస్తున్న ను రైల్ కమ్ రోడ్ బ్రిడ్జి కట్టి కోరుట్ల వరకు పొడిగించాలని కోరామని కేటీఆర్ చెప్పారు.

భారత అక్రమ వలసదారుల తరలింపుపై అమెరికా స్పందన

తరలించారనే వార్తలు కలకలం రేపుతున్నాయి. ఈ అంశం ఈరోజు పార్లమెంట్ సమావేశాలను కూడా కుదిపేసింది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై అమెరికా స్పందించింది. ఢిల్లీలోని యూఎస్ దౌత్య కార్యాలయ ప్రతినిధి మాట్లాడుతూ... తమ దేశం, ప్రజల భద్రత కోసం ఇమ్మిగ్రేషన్ చట్టాలను కఠినంగా అమలు చేయడం అత్యవసరమని చెప్పారు. అది తమ దేశ విధానమని అన్నారు. విమానంలో వలసదారుల ప్రయాణం గురించి ఇంతకు మించి ఏమీ మాట్లాడలేమని చెప్పారు. మరోవైపు, ఈ అంశంపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్ పార్లమెంట్ లో ప్రకటన చేశారు. అమెరికాలో ఏళ్ల నుంచి అక్రమ వలసదారుల తరలింపు ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. అన్ని దేశాల అక్రమ వలసదారులను అమెరికా డిపోర్ట్ చేస్తోందని అన్నారు. 2012లో ఈ సంఖ్య 530గా ఉందని... ఇప్పుడు 2 వేలకు పైగా ఉందని చెప్పారు.

డబుల్ వర్క్ చేయాల్సి వస్తోంది.. మంత్రి నిమ్మల ఆగ్రహం

విజయవాడ: ఏపీ ఇరిగేషన్ ఎన్జీవోస్ అసోసియేషన్ డైరీను మంత్రులు నిమ్మల రామానాయుడు, సత్య కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత అయిదేళ్ళ పాలనలో ఇరిగేషన్ శాఖతో పాటు అన్ని వ్యవస్థలనూ వైసీపీ భ్రష్టుపట్టించిందని మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో ముఖ్యమంత్రి చేయని విధ్వంసం గత ఐదేళ్లలో జరిగిందన్నారు. డ్రెయిన్స్ , గేట్లు, షట్టర్లు, లాక్స్, రోప్స్ కు గ్రీజు వంటి కనీస మైంటనేన్స్ కూడా చేయలేదన్నారు. గత పాలనలో జరిగిన నష్టాలు పూడ్చడానికి మంత్రులు, ఉద్యోగులు డబుల్ వర్క్ చేయాల్సి వస్తోందని అన్నారు. ఈ క్రమంలోనే 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఒకటి రెండు సంవత్సరాల్లో హంద్రీనీవా, వెలిగొండ, చింతలపూడి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాధాన్యత ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే శక్తి ఇరిగేషన్ శాఖకే ఉందని పేర్కొన్నారు.

విద్యుత్ ఛార్జీలు ఒక్క పైసా పెంచడానికి వీలు లేదు

అమరావతి, ఫిబ్రవరి 06: సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం గురువారం అమరావతిలో జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే పలు కీలక ఆదేశాలను ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు సీఎం ఇచ్చినట్లు సమాచారం. 2019కు ముందు నీరు చెట్టు కింద ఉన్న నిధులు సుమారు రూ. 900 కోట్లు క్లియర్ చేయాలంటూ ఉన్నతాధికారులకు సిఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే 2019కి ముందున్న ఇళ్ళ బకాయిలు కూడా క్లియర్ చేయాలిని సూచించారు. ఈ బకాయిల కోసం పలువురు కార్యకర్తలు, నాయకులు మన చుట్టు తిరుగుతున్నారని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అలాగే ఇన్‌ఛార్జ్ మంత్రులు.. జిల్లాలకు వెళ్ళినప్పుడు వీటిపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఇక ఈ సదస్సులో రెవిన్యూపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఎవరైనా పనుల కోసం వచ్చినప్పుడు వారికి తేలికగా పనులు అయ్యే విధంగా చూడాలని మంత్రులకు సూచించారు. అదే విధంగా బోగస్ పాస్ పుస్తకాలు, రిజిస్ట్రేషన్లపై మంత్రులు, అధికారులు దృష్టి పెట్టాల్సిన అవశ్యకతను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నొక్కి చెప్పారు. అలాగే రెనువబుల్ ఎనర్జీలో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారన్ని చెప్పారు. ఈ నేపథ్యంలో మనం గ్రౌండింగ్ మీద దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. అనంతపురం జిల్లాలో కస్టమ్స్ విభాగం.. ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుపై దృష్టి పెట్టమని వెల్లడించార్ను. మన అధికారులకు సైతం ట్రైనింగ్ అవసరం ఉందన్నారు. ఇక్కడ కూడా మనం ఒక ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం అయితే ఉందని చెప్పారు. అధికారులు సైతం ఎప్పటికప్పుడు అప్డేట్ కావడానికి అవకాశం ఉంటుందన్నారు. సూర్య గర్, కుసుమ పథకాలు తీసుకొచ్చామన్నారు. వాటి ద్వారా మనకు కొంత వరకు విద్యుత్ వస్తుంది... మనం వీటిని బ్యాలెన్స్ చేసుకోవాల్సిన అవసరం అయితే ఉందని తెలిపారు.

అక్రమవలస దారులకు సంకెళ్లు.. స్పందించిన విదేశాంగ మంత్రి



విద్యుత్ ఛార్జీలు ఒక్క పైసా కూడా పెంచడానికి వీలు లేదని స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా మనం పని చేయాల్సి ఉందన్నారు. డీఆర్‌సీ మీటింగ్‌లు రెగ్యులర్‌గా పెట్టాల్సి ఉందని చెప్పారు. మనకు రావాల్సిన నగదు ఏమిటో ఆ మీటింగుల్లో తెలుసుకోండన్నారు. లిక్కర్‌పై మనం14 శాతం కమిషన్‌పై చర్చ జరిగిందని.. దీనిపై వ్యాపారులకు కూడా నష్టం కలుగకుండా చూసేందుకు మంత్రి వర్గ ఉప సంఘం మరోసారి సమావేశం కావాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆదేశించారు.

ఢిల్లీ ఫలితాలపై ఆప్ లెక్కలివే..

మొదటి పేజి తరువాయి

యువత, మధ్యతరగతి ఉద్యోగులు బీజేపీకి ఓట్లు వేశారనే ప్రచారం జరుగుతోంది. ఉచిత హామీలను అన్ని పార్టీలు ఇవ్వడంతో హామీల ఆధారంగా ప్రజలు ఓట్లు వేయనట్లు తెలుస్తోంది. ఎవరు అధికారంలోకి వచ్చినా హామీలు అమలుచేస్తారనే ధీమా కొంతమంది ఓటర్లలో కనిపించిందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ ఎన్నికల ఫలితాల ఎగ్జిట్‌పోల్స్‌ను ఆప్ తోసిపుచ్చింది. ఇవి ఎగ్జాట్ పోల్స్ కాదని, అసలు పలితాలు తమకు అనుకూలంగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేసినప్పటికీ అంతర్గత చర్చల్లో మాత్రం ఈసారి విజయం అంత ఈజీ కాదనే విషయాన్ని ఆప్ నేతలు అంగీకరించినట్లు సమాచారం. అసలు ఢిల్లీ ఫలితాలపై ఆప్ నేతల లెక్క ఏమిటో చూద్దాం.

భారీగా తగ్గనున్న సీట్లు..

గత రెండు పర్యాయాల్లో 60కి పైగా సీట్లు సాధించిన ఆప్‌కు

ఈసారి భారీగా సీట్లు తగ్గుతాయని ఆ పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. బీజేపీ నుంచి గట్టిపోటీ ఎదురైందని, ఆప్ అవినీతిపై బీజేపీ ప్రచారాన్ని కొందరు ప్రజలు విశ్వసించారనే విషయాన్ని ఆప్ నేతలు అంగీకరిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారంలోకి రావడం ఈజీ కాదని, వచ్చిన 35 నుంచి 40 సీట్లు మాత్రమే వచ్చే అవకాశం ఉందని ఆప్ నేతలు ఓ అంచనాకు వచ్చినట్లు సమాచారం. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు బీజేపీవైపు మొగ్గుచూపారని, కాంగ్రెస్, బీజేపీకి ఆ ఓట్లు చీలి ఉంటే తమకు కలిసొచ్చేదని, కానీ ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉన్న ఓటర్లు బీజేపీవైపు వెళ్లడం నష్టం కలిగించే అవకాశం ఉన్నట్లు ఆప్ నేతలు అంచనా వేస్తున్నారు.

తగ్గిన కేజ్రీవాల్ ఇమేజ్

గతంతో పోలిస్తే ఢిల్లీలో కేజ్రీవాల్ ఇమేజ్ బాగా తగ్గిందనే చర్చ జరుగుతోంది. అవినీతికి వ్యతిరేకంగా పుట్టిన పార్టీ అవినీతి ఆరోపణలు ఎదుర్కొవడంతో పాటు, ఆప్ నేతలు అవినీతికి పాల్పడుతున్నారనే అభిప్రాయం ప్రజల్లో నెలకొందని, దీంతో గతంతో పోలిస్తే కేజ్రీవాల్ గ్రాఫ్ బాగా పడిపోయిందనే ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనా అసలు ఫలితాలు ఎవరికి అనుకూలం.. ఎవరికి ప్రతికూలం తెలియాలంటే మరో రెండు రోజులు ఆగాల్సిందే.

భారత బౌలర్ల మాయాజాలం..
248 పరుగులకే ఇంగ్లండ్ ఆలౌట్

మొదటి పేజి తరువాయి

రాణా బలమైన పునరాగమనం చేసి 53 పరుగులకు 3 వికెట్లు పడగొట్టాడు. మరోవైపు జడేజా 26 పరుగులకు 3 వికెట్లు తీశాడు.

రెండో ఇన్నింగ్స్‌లో..

జోస్ బట్లర్ (52), జాకబ్ బెథెల్ (51) అర్ధ సెంచరీలతో పోరాడినప్పటికీ, భారత్ మరోసారి తమ బౌలింగ్ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఇంగ్లాండ్ స్కోరును కట్టడి చేసింది. కెప్టెన్ బట్లర్ ముందుగా బ్యాటింగ్‌కు దిగిన తర్వాత ఇంగ్లాండ్‌కు మంచి ఆరంభం లభించింది. కానీ వారు మిడిల్ ఓవర్లలో వెనుదిరిగి చిన్న స్కోరుకే ఆలౌట్ అయ్యారు. రెండో ఇన్నింగ్స్‌లో మంచు కురిసే అవకాశం ఉంది. మంచి పేస్, బౌన్స్ ఉన్న పిచ్‌పై బౌలింగ్ చేయడం కొంచెం కష్టంగా ఉంటుంది. కాబట్టి భారత ఆటగాళ్లు తమ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనుకుంటున్నారు.

ఆరంభంలోనే తడబడిన భారత్..

ఈ క్రమంలోనే భారత్ ఇన్నింగ్స్ ప్రారంభమైంది. యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ మొదట క్రీజులోకి వచ్చారు. 22 బంతుల్లో 15

పరుగులు చేసిన తర్వాత యశస్వి జైస్వాల్ ఔట్ అయ్యాడు. ఆ తర్వాత శుభ్‌మాన్ గిల్ మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఇదే సమయంలో రోహిత్ శర్మ కూడా 7 బంతుల్లో రెండు రన్స్ మాత్రమే చేసి వెనుదిరిగాడు. దీంతో నాలుగో ఆటగాడిగా శ్రేయర్ క్రీజులోకి వచ్చాడు. ప్రస్తుతం శుభ్‌మాన్ గిల్, శ్రేయస్ ఉండగా భారత్ స్కోర్ 7 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 43 పరుగులు చేశారు.

విరాట్ మాత్రం..

గత 40 ఏళ్లలో ఇంగ్లండ్ భారత్‌లో ఒక్క వన్డే సిరీస్‌ను కూడా గెలవలేదు. 2023 వన్డే ప్రపంచ కప్ తర్వాత భారత్ ఆడుతున్న తొలి స్వదేశీ వన్డే సిరీస్ ఇది. ప్రపంచ కప్, ఇంగ్లండ్ సిరీస్ మధ్య, భారత్ శ్రీలంకతో వన్డే సిరీస్ ఆడింది. గత ఏడాది ఆగస్టులో శ్రీలంక చేతిలో భారత్ 0-2 తేడాతో ఓటమి పాలైంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చివరిసారిగా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సమయంలో ఆస్ట్రేలియాలో భారత్ తరపున ఆడారు. ఇప్పుడు మళ్లీ తిరిగి వచ్చారు. కానీ కుడి మోకాలి సమస్య కారణంగా విరాట్ కోహ్లీ అందుబాటులో లేరు.

ఏపీ క్యాబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

మొదటి పేజి తరువాయి

విద్యుత్ సహా పలు విభాగాల్లో ఇండస్ట్రియలిస్టులకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదించినట్టు వివరించారు.

"కోరమాండల్ సంస్థ కోరిన రాయితీ అంశానికి ఆమోదం తెలిపాం. తిరుమలలోని లడ్డూ తయారీ పోటులో 15 మంది సూపర్ వైజర్ల నియామకానికి ఆమోదం లభించింది. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని రైతులకు పరిహారంపైనా నిర్ణయం తీసుకున్నాం. బాధిత రైతులకు ఎకరానికి రూ.8 లక్షలు ఇచ్చేందుకు క్యాబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల కోసం అడ్వాన్స్ టైమ్ స్లాట్ పెడుతున్నాం. రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద డైనమిక్ క్యూ మేనేజ్ మెంట్ ఏర్పాటు చేస్తాం. పేదలకు ఇళ్ల విషయంలో గత వైసీపీ ప్రభుత్వం ఏమీ పట్టనట్టు వ్యవహరించింది. కూటమి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించాం. పోలవరం నిర్వాసితుల ఇళ్లు త్వరగా పూర్తిచేయాల్సి ఉంది. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. విద్యుత్ భారం ప్రజలపై పడకూడదని సీఎం చెప్పారు" అని మంత్రి పార్థసారథి వివరించారు.

తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు!

ఇప్పటికే ఉమ్మడి జిల్లాలు, సామాజిక సమీకరణాల వారిగా ఆశావహుల జాబితాను ఇంఛార్జి మున్షీ.. సిద్ధం చేసింది. ప్రస్తుతం తెలంగాణ కేబినెట్‌లో సీఎం రేవంత్ రెడ్డితో కలిపి 12 మంది మంత్రులు ఉండగా.. మరో ఆరుగురికి కేబినెట్‌లో చోటు లభించాల్సి ఉంది. కేబినెట్ విస్తరణపై గత కొంత కాలంగా తీవ్ర చర్చ నడుస్తోంది. కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటుతున్నా మంత్రివర్గ విస్తరణ జరగలేదు. ముఖ్యమైన హోం, విద్యా శాఖలు సీఎం రేవంత్ వద్దే ఉన్న సంగతి తెలిసిందే. మంత్రి పదవుల కోసం చాలా మంది సీనియర్ ఎమ్మెల్యేలు రేసులో ఉన్నారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. ఈ భేటీకి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై చర్చించే అవకాశం ఉన్నట్టు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది.

పాయింట్ టు పాయింట్..
పట్టపగలే కాంగ్రెస్‌కు చుక్కలు చూపించిన మోదీ

మొదటి పేజి తరువాయి

2014లో మా ప్రభుత్వం ఈ ఆలోచనను పూర్తిగా మార్చేసింది. నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక వృద్ధికి మేము ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. ఆ క్రమంలో మొదటిసారి వ్యాపారంలోకి వస్తున్న వారికి ముద్ర పథకం ద్వారా ఎలాంటి హామీ లేకుండా రుణం ఇస్తున్నట్లు వెల్లడించారు.

రంగులు మార్చడంలో..

మనం చరిత్రను పరిశీలిస్తే కాంగ్రెస్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను ద్వేషించిందని, ఆయనపై ఎంత కోపంగా ఉందో మనకు తెలుస్తుందన్నారు మోదీ. బాబా సాహెబ్‌ను భారతరత్నకు ఎప్పుడూ అర్హులుగా పరిగణించలేదన్నారు. కానీ ప్రస్తుతం ఈ దేశ ప్రజలు బాబా సాహెబ్ భావాలను గౌరవించారు. ఈ సమయంలో కాంగ్రెస్ తప్పక జై భీమ్ అనాల్సి వస్తుందన్నారు. వాళ్ళు ఎప్పటికప్పుడు రంగులు మార్చుకుంటారని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగం స్ఫూర్తిదాయకంగా, ప్రభావవంతంగా, భవిష్యత్తు పనుల కోసం మనందరికీ మార్గదర్శకంగా ఉందన్నారు.

నెహ్రూ సమయంలో కూడా..

దేశానికి తొలి ప్రభుత్వ సమయంలో నెహ్రూ గారు ప్రధానమంత్రిగా ఉన్నారు. ఆ క్రమంలో ముంబైలో కార్మికుల సమ్మె జరిగింది. అందులో ప్రముఖ గీత రచయిత మజ్రూహ్ సుల్తాన్‌పురి బానిస అనే పాటను పాడారు. దీనికి గాను నెహ్రూ జీ అయనను జైల్లో పెట్టారు. ఆ క్రమంలో ప్రముఖ నటుడు బలరాజ్ సాహ్ని ఊరేగింపులో పాల్గొన్నారు. ఆయనను కూడా జైల్లో పెట్టారు. లతాజీ సోదరుడు హృదయనాథ్ మంగేష్కర్ ఆల్ ఇండియా రేడియోలో వీర్ సావర్కర్ పై ఒక కవిత పఠించాలని అనుకున్నారు. దీని కారణంగా అయనను ఆకాశవాణి నుంచి బహిష్కరించారు.

రాజ్యాంగ స్ఫూర్తిని..

వీరి సమయంలో దేశం అత్యవసర పరిస్థితిని కూడా చూసిందన్నారు మోదీ. రాజ్యాంగాన్ని ఎలా తుడిచిపెట్టారో గుర్తు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కారు. ఇదంతా వారి అధికారం, ఆనందం కోసమే జరిగింది. అత్యవసర పరిస్థితి సమయంలో ప్రముఖ కళాకారుడు దేవ్ ఆనంద్‌ని అత్యవసర పరిస్థితికి మద్దతు ఇవ్వమని కోరారు. దేవ్ ఆనంద్ నిరాకరించారు. దీంతో దూరదర్శన్‌లో దేవ్ ఆనంద్ సినిమాలు నిషేధించబడ్డాయి. ఆ తర్వాత కిషోర్ కుమార్ కాంగ్రెస్ తరపున పాడటానికి నిరాకరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా రేడియోలో కిషోర్ పాటలను నిషేధించింది.

దశాబ్దాలుగా పెండింగ్ ప్రాజెక్టులకు..

గతంలో పనులు ఎలా జరిగేవో ప్రధాని మోదీ ఉదాహరణతో సహా చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లో వ్యవసాయం కోసం సరయు కాలువ ప్రాజెక్టు ఉంది. దీనికి 1972లో ఆమోదం లభించింది. అది 5 దశాబ్దాలుగా అలాగే కొనసాగింది. కానీ 2021లో మేము వచ్చి దీన్ని ప్రారంభించాము. జమ్మూ కశ్మీర్‌లోని ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా ప్రాజెక్టుకు 1994లో ఆమోదం లభించింది. 3 దశాబ్దాల తర్వాత మేము దానిని 2025లో పూర్తి చేశాము. ఒడిశాలోని హరిదాస్‌పూర్-సారదీప్ రైల్వే లైన్ 1996లో ఆమోదించబడింది. మేము దీన్ని 2019లో కూడా కంప్లీట్ చేశాం. అసోంలోని బోగి బ్రిట్ 1989లో మంజూరు చేశారు. ఇది 2018లో పూర్తయింది. కాంగ్రెస్ హయాంలో ప్రాజెక్టులను ఆలస్యం చేయడం ఒక సంస్కృతిగా మారిపోయిందన్నారు మోదీ. ఈ కాంగ్రెస్ సంస్కృతిని వదిలించేందుకు మేము 'ప్రగతి' అనే వ్యవస్థను సృష్టించి పూర్తి చేశామని మోదీ స్పష్టం చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఐ హెచ్ ఆర్ సి. జిల్లా అధ్యక్షులు.విజయ్ కుమార్

నల్లబెల్లి : వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజనం నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఐ హెచ్ ఆర్ సి. వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ అలాగే ఐ హెచ్ ఆర్ సి. వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర. డిమాండ్ చేశారు.బుధవారం పాఠశాలను సందర్శించారు ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు విద్యార్థులను మెను విషయాలను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు నూతన మెనూ కచ్చితంగా అమలు చేయాలని భోజనం తయారు కోసం నాణ్యమైన వస్తువులను వినియోగించుకోవాలని సూచించారు పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ తో మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం కోసం తయారు చేసిన వంట పదార్థాలను పరిశీలించారు వంట వంట సిబ్బంది సుచి శుభ్రతతో ఉండాలని పరిశుభ్రత పాటించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

విద్యార్థులతో పారిశుద్ధి పనులు చేయిస్తున్న కడప రిమ్స్ అధికారులు

ఏఐఎస్ఎఫ్ కడప జిల్లా సహాయ కార్యదర్శి బత్తల అరుణ్ డిమాండ్..

కడప : రిమ్స్ ఆస్పత్రిలో పారా మెడికల్ కోర్సులలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఇంటర్న్షిప్ కొరకు రిమ్స్ ఆస్పత్రిలో డ్యూటీస్ కి వెళ్తుంటే వాళ్ళని అటెండర్స్ చేస్తున పనులు విద్యార్థుల చేయిస్తున్నారని అఖిల భారత విద్యార్థి సమైక్య కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కొంతమంది విద్యార్థులు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ కడప జిల్లా సహాయ కార్యదర్శి బత్తల అరుణ్ మాట్లాడుతూ రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి పరిశీలించడం జరిగింది. మెడికల్ కాలేజీ లో పారామెడికల్ కోర్సు డీఎంఎల్టీ , డి ఎం ఐ టి, డీఎంఎస్టీ, అనేస్తేస, డిఓఏ, డిఆర్ఎస్టి, డిఇసిజి, చదువుకోవాడినికి వచ్చిన విద్యార్థులు వాళ్ళు తీసుకున్న కోర్సు కి సంబంధించి ఆసుపత్రిలో ఇంటెన్షిప్ చేయడానికి అదే రిమ్స్ ఆసుపత్రిలో డ్యూటీ చేస్తున్న సమయంలో కొంతమంది ఉన్నత అధికారులు విద్యార్థులను బలవంతంగా వారికి సంబంధం లేనటువంటి పనులను చేస్తున్నారని విద్యార్థులు వాపోయారు. ఆ ఆసుపత్రిలో అటెండర్లు చేయవలసినటువంటి పనులను విద్యార్థులతో బెడ్ షీట్స్ క్లీన్ చేయటం లాంటి పనులు అలానే డోర్ దగ్గర నిలబడి పేషెంట్లను లోపలికి పంపించడం. మరి ముఖ్యంగా అటెండర్లు చేస్తున్న పని విద్యార్థులతోనే చేయించడం చాలా దారుణమన్నారు. అలాగే కాలేజీ సమయపాలన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు అయితే వాళ్ళతో నైట్ డ్యూటీస్ అంటూ రాత్రి 8 గంటల వరకు పని చేయించుకోవడం టెక్నీషియన్లు పని చెయ్యకుండా విద్యార్థులతోనే పని చేయ్యించడం పారామెడికల్ చదువుతున్న విద్యార్థులు 500 మంది ఉండగా వాళ్ళకి హాస్టల్ వసతి కూడా లేకవడం వాళ్ళు దూర ప్రాంతాల నుంచి వచ్చి పీజీ హాస్టల్ లల్లో ఉంటూ డబ్బులు కట్టలేక వాళ్ళు విద్యకు దూరమయ్యే పరిస్థితి కనిపిస్తుంది. కావున ఉన్నతాధికారులు ఆలోచన చేసి విద్యార్థులకు వెంటనే వసతులు కల్పించాలని లేనియెడలను విద్యార్థులతో ఏఐఎస్ఎఫ్ పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కడప నగర కార్యదర్శి శివ తేజ, నాయకులు ఈశ్వర్ రెడ్డి , విద్యార్థులు పాల్గొన్నారు.

కీ"శే" మలిరెడ్డి సుబ్బారెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా అన్నదానం..

కడప : కడప నగరంలోని జడ్పీ కాంపౌండ్ లో గల ప్రేమాలయ నిరాశయుల వసతి గృహంలో బుధవారం శ్రీ సాయి యువజన సేవా సంఘం చైర్మన్ తెలుగుదేశం పార్టీ నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తండ్రి మలిరెడ్డి సుబ్బారెడ్డి గారి 30వ వర్ధంతిని పురస్కరించుకొని నిరాశ్రయుల వసతి గృహంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడం ఆ దేవుడు నాకు కల్పించిన మహాభాగ్యం అని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం తన తండ్రి మలిరెడ్డి సుబ్బారెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. తన తండ్రి సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం గత 30 సంవత్సరాలుగా ప్రతి ఏటాష సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా నా తండ్రి పేరు మీద మరియుష తన సోదరుడు కీ"శే" మలిరెడ్డి శివానందరెడ్డి పేరు మీద భవిష్యత్తులో కూడా పేదలకు ఉపయోగపడే సామాజిక సేవ కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలిరెడ్డి కృష్ణారెడ్డి, మలిరెడ్డి శివ శంకర్ రెడ్డి 9వ డివిజన్ మాజీ వార్డు సభ్యుడు ముదిరెడ్డి భాస్కర్ రెడ్డి, డి. సుబ్బారాయుడు, ఎం వి కృష్ణారెడ్డి ,పి శివశంకర్, ప్రేమాలయ వసతి గృహ నిర్వాకులు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల హక్కుల కొరకు ఉధృత పోరాటాలు

రాజ్యాంగం ద్వారా ముస్లిం మైనార్టీల హక్కులను పోరాటాల ద్వారానే సాధించుకోవాలి

ఆప్ కి ఆవాజ్ జిల్లా మహాసభలో వక్తలు పిలుపు..

కడప : మైనార్టీల హక్కుల కోసం రాజ్యాంగం ద్వారా వారికి రావాల్సిన హక్కులను సాధించుకో వాలంటే పోరాటాల ద్వారానే సాధించు కోవాలని ఆప్ కి ఆవాజ్ 3వ జిల్లా మహాసభ కడప నగరంలోని షాహిదర్బార్ మీటింగ్ హాలులో బుధవారం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎన్ ఆర్ జె ఏ సి కన్వీనర్ అహ్మద్ బాబు భాయ్, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ రవి శంకర్ రెడ్డి, ఆప్ కి అవాజ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మక్బూల్ బాషా లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మైనార్టీలకు రాజ్యాంగం ద్వారా అనేక శాసనాల ద్వారా వారికి రావాల్సిన హక్కులను సాధించు కోవటం కోసం ప్రజలను చైతన్యం పరిస్థితి పోరాటాల ద్వారానే సాధించాలని వారు అన్నారు ఇలాంటి పోరాటాలలో ఆప్ కి ఆవాజ్ జిల్లా కమిటీ ముందుంటుందని వారన్నారు. నేడు దేశంలో రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల పైన అనేక రకాల ఆంక్షలు విధిస్తున్నారని తినే పిండి కాడ కూడా ఆంక్షలు వేస్తున్నారని ఈ బీజేపీ ప్రభుత్వం ముస్లిం వర్గాలపై కసిపెట్టుకొని ఆంక్షలు విధిస్తున్నదని వారన్నారు.ఆప్ కి ఆవాజ్ గౌరవ సలహాదారులు హిదాయత్తుల మాట్లాడుతూ నేడు ముస్లిం మహిళల పట్ల వివక్షత చూపిస్తున్నారని వీరు చేస్తున్నటువంటి పరిణామాల వల్ల ముస్లిం విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని హీ హీజాబ్ పేరుతో ఒకపక్క లవ్ జిహాద్ పేరుతో ఒకపక్క దేశంలో మహిళలను ఆట వస్తువుగా చూస్తున్నారని వీటన్నిటిని ఎదిరించి పోరాటం చేయాల్సిన అవసరం ఆప్ కి ఆవాజ్ జిల్లా కమిటీకి అవసరం ఎంతో ఉందని ఆయన అన్నారు ఉర్దూ పాఠశాలలు ఉర్దూ అంగన్వాడి సెంటర్లు ఉర్దూ ఇన్స్టిట్యూట్లో ప్రభుత్వం కేటాయించి వారికి రావాల్సిన హక్కులను కల్పించి ఉద్యోగ ఉపాధి చూపించాలి తప్ప వారి విద్యకు దూరం చేయకూడదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఖాసిం నాయకులు, సయ్యద్ చాన్ భాష షాజహాన్ మహబూబ్ బాషా అబ్దుల్ సయ్యద్ మౌలా రిజ్వానా ర మెహనూర్ గౌసియా అబీద్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కర్ణ వెంకటలక్ష్మమ్మ నేత్రదానం అంధులకు చూపు

లింగాల : లింగాల మండలం కర్ణపాపాయ పల్లి గ్రామానికి చెందిన కర్ణ వెంకటలక్ష్మమ్మ (60 సంవత్సరాలు) ఆమె కుమారులు రాజవర్ధన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, కుమార్తె రూపా దేవి, కోడళ్ళు శ్రీదేవి, శారదా, శివారెడ్డి, మనవరాలు చరిత లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి,బంధువులు లేదా సన్నిహితులు ఎవరు మరణించిన నేత్ర దానానికి వయసు పరిమితం కాదని, అంధత్వం తో ఈ లోకాన్ని చూడలేక పోతున్న అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించాలనే సంకల్పం తో 9866727534 లేదా 7093204537 లకు సంప్రదించి, ఈ పుణ్యకార్యానికి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి అంధరహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, గ్రామస్థులు,బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

సబితమ్మ పులివెందుల గురించి తెలుసుకొని మాట్లాడమ్మా

పులివెందుల ప్రజలకు సొంత నిధులతో నీళ్లు ఇచ్చిన ఘనత వైయస్ కుటుంబీకులదే

నియోజకవర్గంలో ఎక్కడైనా ఒక చెరువు ఉంటే చూపిస్తారా

పులివెందుల : మంత్రి సవిత ఆధ్వర్యం లో జరిగినది జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశమా లో పులివెందులలో నీటి కరువు ఉందని మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందని, పులివెందుల చరిత్ర తెలుసుకొని మంత్రి మాట్లాడాలని, పులివెందుల నియోజకవర్గంలో ఒక్క చెరువు ఎండిపోయినది ఉంటే చూపించగలరా అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ హఫీజ్, మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రసూల్ ,జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ కోడి రమణలు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా బుధవారం వైయస్ మనోహర్ రెడ్డి నివాస ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో నీటి ఎద్దడి తలెత్తితే సొంత నిధులతో వైయస్ అవినాష్ రెడ్డి, వైయస్ మదనమోహన్ రెడ్డి, లు 17 ట్యాంకర్లు పెట్టి నీళ్లు తోలించిన ఘనత వరదే అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో కణం పల్లె వద్ద ఏడు బోర్లు వేసి యుద్ధ ప్రాతిపదికన పైపులేని వేసి పులివెందులకు నీళ్లు అందించిన ఘనత వయసు కుటుంబీకులదే అన్నారు. ఎక్కడైనా గాని అడపదడపా నీటి కష్టాలు ఉంటాయి అలాంటి వాటిని పట్టుకుని భూతద్దంలో చూపించడం తగదన్నారు. 15 ఫైనాన్సో 55 లక్షలు వచ్చిన డబ్బులను బోర్లు వేసి డబ్బువృధా చేసిన ఘనత కూటమి ప్రభుత్వం దే అన్నారు.పులివెందుల కు ఒక చెడ్డపేరు తెచ్చి రాజకీయంగా లబ్ధి పొందాలనే ఉద్దేశ్యంతో ఎక్కడికి వెళ్ళినా కూడా త్రాగునీరు వచ్చే దుస్తితి లేదని చెప్పడం మీ నీచ రాజకీయాలకు పరాకాష్ట అన్నారు.పులివెందుల కు త్రాగునీరు సౌకర్యం కల్పించే నక్కలపల్లి స్టోరేజ్ ట్యాంక్ నిండుగా నీళ్లు ఉన్నాయని, వాటిని పంపింగ్ చేసే మోటార్ ల మరమ్మతు పనులు చేయడానికి కూడా నిధులు లేకుండా చేసి కాంట్రాక్టర్ లు పనులు చేయాలంటే బిల్లులు ముందుకు పోకుండా చేసి ఇప్పుడు ప్రజల ముందు డ్రామాలు ఆడుతున్నారు అని వారన్నారు. మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యం లో దాదాపు 50 లక్షల రూపాయల ఆర్థిక సంఘం నిధులతో మోటార్ లు రిపేర్ చేయడానికి క్రొత్త వాటిని ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరు చేయడం జరిగింది అని, అధికారం లో లేకపోయినా మేమే అతి త్వరలో సమస్యకు పరిష్కారం చూపిస్తామని అన్నారు. చేతనైతే ప్రభుత్వం దగ్గర నిధులు తీసుకొచ్చి పులివెందుల అభివృద్ధికి సహకరించాలన్నారు. పులివెందుల నియోజకవర్గం షష్యశ్యామలంగా ఉందంటే అది కూడా వైఎస్ కుటుంబం చలవే అన్నారు. పులివెందుల నియోజకవర్గంలో చెరువులు, కుంటలు, వాగులు, వంకలు, నీటితో కలకలలాడుతున్నాయన్నారు. రైతులు ఈరోజు రెండు పంటలు పండించుకుంటూ ఆనందంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాదర్ భాష, హరి, కనక, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణకు నీటిలో గంబూసియా చేపలు విడుదల.

సబ్ యూనిట్ అధికారి : సిద్ధయ్య

తొండూరు : తొండూరు లో నీటి నిల్వలలో సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు చెరువులో మరియు బలపనూరు గ్రామము లోని చెరువులో దోమల నియంత్రణ కొరకు దోమ లార్వాను ఆహారంగా తీసుకునే గంబూసియా చేప పిల్లలను విడుదల చేయడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి:సిద్ధయ్య మాట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి:శ్రీమతి మనోరమ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమము నిర్వహిస్తున్నామని, వర్షాకాలం సీజన్ లో సహజంగానే దోమలు విజృంభిస్తుంటాయని, ఈ సీజన్ లో దోమల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా మలేరియా డెంగ్యూ తో పాటు విష జ్వరాలు ప్రబలుతూ ఉంటాయి. అందుకనే ప్రభుత్వ అధికారులు సిబ్బంది దోమలు నియంత్రించేందుకు వాటిని నాశనం చేసేందుకు ఈ సీజన్ లో చెరువులు చిన్నచిన్న కుంటల్లో నీటి నిల్వలు ఉండే ప్రదేశంలో గంబూసియా చేప పిల్లలను వదులుతుంటారు. ఇవి దోమల లార్వాను తిని పేరుగుతాయి. ఈ చేపలకు ఆకలి ఎక్కువ అందువల్ల కొంచెం వయసు వచ్చిన గంబూసియా చేపలు రోజుకు సుమారుగా 150 కి పైగా దోమల లార్వాలను తినగలవు, దీంతో దోమలు పెద్దగా అవ్వకముందే చనిపోతాయి ఈ గంబూసియా చేపలు తో దోమలకు అడ్డుకట్ట వేయవచ్చు. ఆడ చేప 7 సెం.మీ. మగ చేప 4 సెం.మీ.ఉంటుంది. పిల్ల చేపలు 8 నుంచి 9 మి.మీ. వరకు ఉంటాయి. ఈ చేపలు నీటిలో వేగంగా కదులుతూ నీటిపై ఉండే జ్వరాలకు కారణమైన దోమల లార్వాను హరించి వేస్తాయి. దీని ద్వారా దోమల నియంత్రణ జరుగుతుందని సిద్దయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు పుల్లమ్మ,సుచరిత, గంగాదేవి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ గౌడన్ ని జాయింట్ కలెక్టర్ తనిఖీ

– సంబంధిత రికార్డులు పరిశీలన

– లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ పంపిణీ చేయండి

– అధికారులకు జేసీ అదితి సింగ్ ఆదేశం

వేంపల్లె: : మండల కేంద్రమైన వేంపల్లెలోని రేషన్ గౌడన్ ని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తనిఖీ చేశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ హరినాథ్ రెడ్డి, సివిల్ సప్లయ్ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసీల్దార్ సుధీర్ లతో కలిసి పలు రికార్డులను జేసీ పరిశీలించారు. అలాగే సంబంధిత వివరాలను గౌడన్ల డీటీ శివప్రసాద్ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పౌరసరఫరాలకు సంబంధించి నిర్లక్ష్యం వహించకుండా లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. అనంతరం చింతలమడుగుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, ప్రభుత్వం ద్వారా అందుతున్న బియ్యం సక్రమంగా సరఫరా అవుతుందా అని హెచ్ఎం ని అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు లబ్ధి చేకూర్చే పథకాలు అమలు చేయండి

వేంపల్లి : ప్రస్తుతం ఉన్న విధానం ద్వారా బ్రాహ్మణులకు తక్కువ లబ్ధి కలుగుతుందని వారికి లబ్ధి కలిగే పథకాలను పునః ప్రారంభించాలని కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవితని కడప జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ప్రసాద్ రావు కోరారు కడపలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంత్రి సవితను కలిసిన బ్రాహ్మణ సంఘం సభ్యులు గతంలో మాదిరిగా బ్రాహ్మణ కార్పొరేషన్ పునరుద్ధరించి ఆ పథకాలను తిరిగి అమలు చేయాలని కోరారు. తొలుత గరుడ పథకాన్ని వెంటనే అమలు చేసి ఎంతోమంది బ్రాహ్మణులను ఆదుకోవాలని కోరారు ఇప్పటికే దాదాపు 100 మంది పైగా బ్రాహ్మణులు గరుడ పథకానికి దరఖాస్తులు చేసుకొని ఉన్నారని అధిక సంఖ్యలో పెండింగ్లో ఉన్నాయని గత ప్రభుత్వం ఈ పథకం కింద ఎవరికి ఆర్థిక సాయం ఇంచలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వెంటనే ఈ పథకం ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు అంతేకాక కడప జిల్లాలో బీసీ కార్పొరేషన్ కింద బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా కేవలం 9 యూనిట్లకు మాత్రమే అవకాశం ఇస్తున్నారని ఆ సంఖ్యను 25 కు పెంచాలని దరఖాస్తు కడుపును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించాలని కోరినట్లు తెలిపారు అందుకు మంత్రి సమాధానం ఇస్తూ గడువును పొడిగించే ఆలోచన ఉందని యూనిట్లను పెంచడానికి పరిశీలన చేస్తున్నట్లు బ్రాహ్మణ కార్పొరేషన్ పథకాలను తిరిగి ప్రారంభించడానికి చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు

బ్రాహ్మణులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించండి

బ్రాహ్మణులకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించడానికి రావో మండల జిల్లా కమిటీలలో బ్రాహ్మణులకు పార్టీ పరంగా పదవులు ఇవ్వాలని రాజకీయంగా బ్రాహ్మణులు ఎదిగే అవకాశం ఉంటుందని మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇటుకులపాటి భాస్కరరావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

అనంత హార్టీ కల్చరల్ కాంక్లేవ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

గార్లదిన్నె : అనంతపురం నగరంలో యం.వై.ఆర్. ఫంక్షన్ హాల్ లో అనంత హార్టీ కల్చరల్ కాంక్లేవ్ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , ఉద్యానవన శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ ,జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు,జిల్లా ఉద్యాన అధికారులు తో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు.అలాగే హార్టికల్చర్ సంబంధించిన స్టాల్స్ ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో 7 కంపెనీలతో ఎంవోయూలు చేస్కోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఫ్రూట్ బౌల్ గా గుర్తుంపు పొందిన మన అనంతపురాన్ని హార్టికల్చరల్ రంగంలో మరింత అభివృద్ధి చేయుటకు పునాధిగా హార్టికల్చర్ కాన్క్లేవ్ కి శ్రీకారం చుట్టిన మన గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు.

బ్రాహ్మణులకు లబ్ధి చేకూర్చే పథకాలు అమలు చేయండి

వేంపల్లి : ప్రస్తుతం ఉన్న విధానం ద్వారా బ్రాహ్మణులకు తక్కువ లబ్ధి కలుగుతుందని వారికి లబ్ధి కలిగే పథకాలను పునః ప్రారంభించాలని కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవితని కడప జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ప్రసాద్ రావు కోరారు కడపలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంత్రి సవితను కలిసిన బ్రాహ్మణ సంఘం సభ్యులు గతంలో మాదిరిగా బ్రాహ్మణ కార్పొరేషన్ పునరుద్ధరించి ఆ పథకాలను తిరిగి అమలు చేయాలని కోరారు. తొలుత గరుడ పథకాన్ని వెంటనే అమలు చేసి ఎంతోమంది బ్రాహ్మణులను ఆదుకోవాలని కోరారు ఇప్పటికే దాదాపు 100 మంది పైగా బ్రాహ్మణులు గరుడ పథకానికి దరఖాస్తులు చేసుకొని ఉన్నారని అధిక సంఖ్యలో పెండింగ్లో ఉన్నాయని గత ప్రభుత్వం ఈ పథకం కింద ఎవరికి ఆర్థిక సాయం ఇంచలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వెంటనే ఈ పథకం ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు అంతేకాక కడప జిల్లాలో బీసీ కార్పొరేషన్ కింద బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా కేవలం 9 యూనిట్లకు మాత్రమే అవకాశం ఇస్తున్నారని ఆ సంఖ్యను 25 కు పెంచాలని దరఖాస్తు కడుపును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించాలని కోరినట్లు తెలిపారు అందుకు మంత్రి సమాధానం ఇస్తూ గడువును పొడిగించే ఆలోచన ఉందని యూనిట్లను పెంచడానికి పరిశీలన చేస్తున్నట్లు బ్రాహ్మణ కార్పొరేషన్ పథకాలను తిరిగి ప్రారంభించడానికి చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు

బ్రాహ్మణులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించండి

బ్రాహ్మణులకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించడానికి రావో మండల జిల్లా కమిటీలలో బ్రాహ్మణులకు పార్టీ పరంగా పదవులు ఇవ్వాలని రాజకీయంగా బ్రాహ్మణులు ఎదిగే అవకాశం ఉంటుందని మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇటుకులపాటి భాస్కరరావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

రాహుల్ గాంధీని అర్బన్ నక్సల్ అని పి.యం వ్యాఖ్యానించడం గర్హనీయం.

కాంగ్రెస్ పాలన లో అభివృద్ధి జరగలేదనడం విడ్డూరం.

డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.

వేంపల్లి. :రాహుల్ గాంధీని అర్బన్ నక్సల్ అని పి.యం.మోడీ వ్యాఖ్యానించడం గర్హనీయ?మని ఆక్షేపనీయమనీ తులసీ రెడ్డి అన్నారు.దేశ సమైక్యత, సమగ్రత,సార్వ భౌమత్వం కోసం ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ ఆత్మ బలిదానం చేశారన్నారు. అటువంటి కుటుంబానికి చెందిన రాహుల్ గాంధీనీ ప్రధాన మంత్రి పదవిని త్యాగం చేసిన త్యాగశీలి రాహుల్ గాంధీ అని అన్నారు. సౌమ్యుడు, నిరాడంబరుడు, నిజాయితీ పరుడు,మంచితనానికి మారు పేరు రాహుల్ అని అటువంటి రాహుల్ ను పట్టుకొని అర్బన్ నక్సల్ అనడం సిగ్గు చేటన్నారు.ఈ విషయం లో దేవుడు కూడా మోడీని క్షమించడనీ ఈ దేశానికి కాంగ్రెస్ ఏమీ చేయలేదు,అంతా తానే చేసానని మోడీ సొంత డబ్బా కొట్టుకోవడం హాస్యాస్పదమాన్నారు. బిజెపి పుట్టక ముందే భాక్రా నంగల్,నాగార్జున సాగర్ లాంటి భారీ సాగునీటి ప్రాజెక్టులను,దుర్గాపూర్,భిలాయ్,రూర్కెలా లాంటి ఉక్కు కర్మాగారాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించాయన్నారు. ఎలెక్షన్ కమీషన్,లాంటి ప్రతిష్ఠాత్మకమైన సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వాలు స్థాపించాయన్నారు. మోడీ పాలన లో దేశం అప్పుల భారత్ అయిందనీ ఈ 10 సంవత్సరాల కాలంలో మోడీ ప్రభుత్వం రు140 లక్షల కోట్ల అదనపు అప్పు చేసిందనీ ప్రపంచ ఆకలి సూచికలో,సంతోష సూచిక లో మానవాభివృద్ధి సూచికలో మన పొరుగు దేశాలకంటే అధ్వాన్న పరిస్థితిలో భారత్ వుండడం సిగ్గుచేటన్నారు. గతం లో ఎన్నడూ లేని విధంగా రూపాయి విలువ పత నం అయిందన్నారు.ఆకాశం మీద ఉమ్మి వేస్తే అది తిరిగి తమ ముఖం మీదనే పడుతుంది అన్న నగ్న సత్యాన్ని మోడీ ,బిజెపి నాయకులు గ్రహిస్తే మంచిదనీ హితవు పలికారు.

ఉషాకిరణ్ పాఠశాల విద్యార్థినికి ప్రథమ బహుమతి



వేంపల్లి : జంతు సంక్షేమ పక్షోత్సవాలను పురస్కరించుకుని జిల్లా జంతు సంక్షేమ సంఘం వేంపల్లి మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఉషా కిరణ్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని పీ.వీ. ఉష ప్రథమ బహుమతి సాధించినట్లు కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి తెలియజేశారు. ఈరోజు వేంపల్లి మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ కె. మంగేశ్వర రావు విద్యార్థినికి జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టు స్టాలిన్ ఐజాక్, సహాయ సంచాలకులు డాక్టర్ సి .రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ ఎం. సాధిక్ భాష, జంతు సంక్షేమ సంఘం సభ్యులు గోవర్ధన్, సుమన్ పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న లైబ్రరీ పోస్టులు భర్తీ చేయాలి

నల్లబెల్లి : వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఖాళీగా ఉన్న 98 లైబ్రరీ పోస్టులను భర్తీ చేయాలంటూ నల్లబెల్ల

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

వరంగల్ : ఎనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరేపల్లి గ్రామ శివారు ప్రధాన రహదారి పక్కన గల పాడుబడ్డ వ్యవసాయ బావిలో ఒక మగ వ్యక్తి మృతదేహం పడి ఉన్నదని మునిసిపల్ జవాన్ హరీష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎనుమాముల ఇన్స్పెక్టర్ ఏ.రాఘవేందర్ తెలిపారు. బావిలో పడి ఉన్న శవాన్ని జెసిబి సహాయంతో బయటకు తీసి పరిశీలించారు మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీకి తరలించారు మృతుడు చనిపోయి దాదాపు 15 రోజులు పైన అవుతుందని, ముఖం గుర్తుపట్టలేని స్థితిలో ఉందని, మృతుని ఒంటిపై నల్ల రంగు ప్యాంట్, ఆకుపచ్చ రంగు పై పసుపు రంగు అడ్డగీతల టీ షర్ట్ ధరించి ఉన్నాడు మృతుడు వయసు సుమారు 50 నుండి 55 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. ఎవరైనా ఇట్టి వ్యక్తిని గుర్తుపట్టినట్టయితే సీఐ ఎనుమాముల 8812685120, ఎస్ఐ ఎనుమాముల 8712685288 లకు సమాచారం తెలుపగలరని సీఐ తెలిపారు .

గ్రీన్ ఛానల్ ద్వారా కంప్యూటర్ ఆపరేటర్లకు వేతనాలు అందించాలిలి

ప్రభుత్వం మాకు భద్రత కల్పించాలి

(కల్లెపెల్లి రఘువరన్)

నల్లబెల్లి : గ్రీన్ ఛానల్ ద్వారా పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు వేతనాలు అందించాలని ప్రభుత్వం మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లేపల్లి రఘువరన్ అన్నారు. బుధవారం నల్లబెల్లి మండల పరిషత్ కార్యాలయం లో ఈ పంచాయతి కంప్యూటర్ ఆపరేటర్లు ఎంపీడీవో నరసింహ మూర్తి, ఎంపీవో పసర గొండ రవిలకు ఈ పంచాయతీ ఆపరేటర్ల వేతనాల చెల్లింపుల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ. గ్రామపంచాయతీకి సంబంధించిన ప్రతి వివరం ఆన్లైన్లో నమోదు మేము నమోదు చేస్తాము ఒక్కో కంప్యూటర్ ఆపరేటర్కు 9 నుండి 10 గ్రామపంచాయతీల విధులను క్లస్టర్ వారీగా చూసుకుంటున్నాము పంచాయతీరాజ్ శాఖలో 2015లో ఈ పంచాయతీ వ్యవస్థ ప్రారంభమైన నుండి గ్రామపంచాయతీకి సంబంధించిన జనన, మరణ నమోదులు, టాక్స్ వివరములు, అనుమతులు, వృత్తి, వ్యాపార లైసెన్స్ జారి, అలాగే గ్రామ పంచాయతీకి సంబంధించిన చెక్కులు జారి,ఆన్లైన్ లావాదేవీలు, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు, ఈ పంచాయతీ పోర్టల్లో గ్రామపంచాయతీ వివరములు నమోదు నెలవారీగా రిపోర్టులు క్రోడీకరణ, ఈ గ్రామ స్వరాజ్ పోర్టల్లో గ్రామపంచాయతీ వివరములు నమోదు, ఆన్లైన్ ఆడిట్, నెలవారి మాస నివేదికలు తయారు వంటి సేవలు గ్రామాలలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు నిర్విరామంగా చేస్తున్నాం అంతే కాకుండా ఎన్నికల సమయంలో, డేటా ఎంట్రీ చేస్తాము ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి పనిలో ఉన్నతాధికారుల ఆదేశానుసారం విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వపరంగా వారికి కనీస గుర్తింపు లేకుండా ఉన్నారు ప్రజాపాలన డాట ఎంట్రీ మొత్తం చేశాము రీసెంట్ గా టి పోల్ లో వచ్చిన ఓట్లను వార్డుల వారీగా రాత్రి పగలు ఆన్లైన్ నమోదు చేశాము సకాలంలో రిపోర్టు ఇవ్వాలని ఉన్నతాధికారుల ఆదేశానుసారం రాత్రి పగలు అని తేడా లేకుండా కష్టపడుతున్నాము . గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రానికి జాతీయస్థాయిలో పంచాయతీ వార్డులు వస్తున్నాయంటే దానికి మూల కారణం మేమే అయినప్పటికీ మాకీ కనీస ఉద్యోగ భద్రత లేకుండా శ్రమకు తగిన వేతనం లేకుండా శ్రమ దోపిడీకి గురవుతున్నాము గతంలో పంచాయతీ కార్యదర్శులు సమ్మెబాట పట్టినప్పటికీ గ్రామపంచాయతీ సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉన్నతాధికారుల ఆదేశానుసారం విధులు నిర్వహించాము ఇప్పటికైనా ప్రభుత్వం మమల్ని గుర్తించి గ్రీన్ ఛానల్ ద్వారా మాకు వేతనాలు అందించాలి అన్నారు మమ్ములను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర బాద్యులు మార్త నరేష్ సాటిక రజిని కాంత్ రెడ్డి, నాగరాజు అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూక్య రామోజీ కి పితృవియోగం.

వరంగల్ :వరంగల్ జిల్లా వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం మండల నాయకుడు భూక్యా రామోజీ కి, పితృవియోగం జరగినది. వర్ధన్నపేట మండలంలోని, రామోజీ కుమ్మరిగూడెం తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం మండల నాయకుడు భూక్యా రామోజీ తండ్రి భూక్యా నిమ్మానాయక్(80) మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం తెల్సుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశించడంతో, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మాజీ జెడ్పీటీసీ, ఐనవోలు దేవస్థాన కమిటీ చైర్మన్ కమ్మగానీ ప్రభాకర్ గౌడ్ లు మృతుని స్వగృహానికి వెళ్లి బౌతికయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భాదిత కుటుంబ సభ్యుల బందవులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు ఈ కార్యక్రమములో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రతి బాను, గ్రామా పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతల రాములు,మాజీ సర్పంచి భూక్యా మంగ్యా,దేవస్థాన డైరెక్టర్ ఖీమా నాయక్,మాజీ ఎంపీటీసీ సూరారాపు నిరంజన్,భూక్యా మల్లు,భూక్యా శంకర్,ఉప్పునూతల దేవేందర్,భూక్యా చిన్న శంకర్,ఎస్సీ సెల్ జిల్లా నాయకులు తుళ్ల రవి లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మోసం చేస్తున్న ఎడిఫై పాఠశాల పై విచారణకు ఆదేశించాలి

ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కి ఆర్ ఎస్ యు వినతిపత్రం ఆర్.ఎస్.యూ..

: గుర్తింపు లేకుండా విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ అక్రమ అడ్మిషన్స్ నిర్వహిస్తున్న ఎడిఫై స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ రివల్యూషనరి స్టూడెంట్ యూనియన్ (ఆర్.ఎస్.యూ) జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ లు డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం ఆర్.ఎస్.యూ ఆధ్వర్యంలో స్థానిక పులివెందుల పట్టణంలో ని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి గారి నివాసం లో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి గారికి ఎడిఫై విద్యాసంస్థలపై విచారణకు విద్యాశాఖ కు ఆదేశించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది అన్నారు. ఈసందర్భంగా ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ చింతకొమ్మ దిన్నె లోని ఏడిఫై స్కూల్ యాజమాన్యం ఎలాంటి అనుమతులు లేకున్నా అక్రమ అడ్మిషన్స్ నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తుందని వారు తెలిపారు. ఏడిఫై పాఠశాల యాజమాన్యం అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంటే మండల విద్యాశాఖ అధికారి వెంకట్రాం రెడ్డి రెండు సార్లు ధరఖాస్తును తిరస్కరించారని అయినా కూడా పాఠశాల యాజమాన్యం అక్రమంగా అడ్మిషన్స్ నిర్వహిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకున్నా కూడా ధైర్యంగా అక్రమ అడ్మిషన్స్ నిర్వహిస్తూ ప్రశ్నించిన విద్యార్థిసంఘాల పై పాఠశాల యాజమాన్యం దౌర్జన్యం చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. పాఠశాలకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకున్నా ఏదేచ్ఛగా అక్రమ అడ్మిషన్స్ నిర్వహిస్తున్న ఏడిఫై యజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదుచేయాలనీ వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కడప కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్.ఎస్.యూ నాయకులు , హరి బాబు . కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు తీగ తగిలి చిరుత పులి మృతి

సింహాద్రిపురం : సింహాద్రిపురం మండలం బలపనూరు కొత్త పల్లి గ్రామంలో కరెంటు తగిలి చిరుత పులి మృతి చెందిన సంఘటన చోటు చేసుకోవడం జరిగింది. వివరాలకు వెళితే బలపనూరు కొత్త పల్లి గ్రామంలో లో ఐదు రోజుల క్రితం మగ పులి కరెంట్ తగిలి చనిపోయింది. ఆడ పులి,పిల్లలు తప్పించుకొని తిరుగుతున్నాయని, ఆ చనిపోయిన చిరుత పులి ని లింగాల మండలం రామాపురం గుట్టల్లో భరత్ అనే రైతు పూర్తి పెట్టడం జరిగిందని, అనంతరం విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు పూడ్చిన చిరుత పులి ని వెలికి తీశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

మాకు న్యాయం చేయండి

కడప : కడప జిల్లా, కడప నగరము, మాసాపేట నందు నివాసించుచున్న తాళ్ళరి రాజ, మున్నంగి అంతోని, గోసాల రాజు, తాళ్ళరి యాకోబు, కె. జాన్ గున్న గోవిందు, తాళ్ళరి కొండయ్య, మున్నంగి శాంతి కుమార్ లు బుధవారం మీడియాతో వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము కడప నగరపాలక సంస్థ నందు మరియు రిమ్స్ నందు వర్కర్లుగా విధులు నిర్వహించేవరమన్నారు. 2020వ సంవత్సరము కరోనాతో కడప నగరములో చాలా మంది చనిపోవడం జరిగినదన్నారు. దీనికి సంబంధించి వారి కుటుంబ సభ్యులు ఎవరు రానందున గత ప్రభుత్వమే ఆ కారోన బాడీలను దహన సంస్కారాలు చేయుటకు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగినదనీ తెలిపారు. ఈ పని నిమిత్తం కడప నగరపాలక సంస్థ నుండి, మమ్ములను వడ్లపల్లి చిన్నయ్య అను వ్యక్తిని నియమించడం జరిగిందన్నారు. మృతి చదిన మృతదేహాలను దహన సంస్కారాల కొరకు ప్రభుత్వం ఒక్కో కరోనా బాడికి రూ. 15,000/-లు దహన సంస్కారముల కోసం మంజూరు చేయడం జరిగినదన్నారు. దాదాపుగా ఆ సంవత్సరము 100 కరోనా బాడీల వరకు భూస్థాపితం చేసి వాటికి సంబందించిన బిల్లులు తయారు చేసుకొని అధికారుల ద్వారా ప్రభుత్వానికి బిల్లులు పెట్టి నిధులు మంజూరు చేసుకొని వాళ్ళలో ఒకరైన వడ్లపల్లె చిన్మనయ్య అనే వర్కర్ అకౌంటులో డబ్బులు మొతం జమ చేసుకొని సమానంగా పంచుకునే వారము. అదే విధంగా 2021వ సంవత్సరంలో కూడా రెండో విడత కరోనా వచ్చినప్పుడు కూడా దాదాపు 200 పై చిలుకు కరోనా బాడీలను దహన సంస్కారాలు చేయడం జరిగింది. ఆ బిల్లులు కూడా అధికారుల ద్వారా ప్రభుత్వానికి బిల్లులు పెట్టడం జరిగినది. కానీ ఈ సారి నిధులు కొరత ఉండటం వలన బిల్లులు మంజూరు దాదాపు 2 సంవత్సరముల వ్యవధి పట్టినదన్నారు. మంజూరైన మొత్తాన్ని అందరము నిర్ణయించుకొని మా అందరికి నమ్మకమైన వ్యక్తి అకౌంటుకు మార్చవలసినదిగా వడ్లపల్లి చిన్నయ్య అకౌంట్లో రూ. 41,55,000/ బిల్లులు మంజూరు చేసిన అమౌంటు వేడయం జరిగిందన్నారు. అయితే వడ్లపల్లి చిన్నయ్య అనే వ్యక్తి అందరి మొత్తాన్ని వాడుకొని అందరికీ పంచకుండా కార్మికులకు అన్యాయం చేస్తూ ఇప్పుడు మళ్లీ కడప ఎమ్మెల్యే వద్దకు పోయి. వైయస్సార్ సిపి నాయకుల ప్రమేయం ఉందంటూ వారు నన్ను బెదిరిస్తున్నారంటూ ఎమ్మెల్యే ని తప్పుదారి పట్టిస్తున్నారని తెలిపారు. వాస్తవానికి వారు మాకు న్యాయం జరిగేందుకు కృషి చేశారన్నారు. వైసిపి నాయకులపై కూడా తప్పుడు వార్తలు వారిపై రాపించారని వాపోయారు. గతంలో కూడా ఈ విషయంపై రిమ్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే పోలీసుల వద్ద నేను వారికి ఇస్తానంటూ రాతపూర్వకంగా ఇచ్చినప్పటికీ మాకు ఇప్పటివరకు డబ్బులు ఇవ్వలేదన్నారు. కావున దయవుంచి చిన్నయ్య వద్దనుండి మాకు న్యాయం జరిగేలా చూడాలని మీడియా ద్వారా తెలియజేస్తున్నామని తెలిపారు.

అఖిలభారత అగ్రగామి మహిళా సమితి ప్రధమ రాష్ట్ర మహాసభ లను జయప్రదం చేయండి

అఖిల భారత అగ్రగామీ మహిళా సమితి రాష్ట్ర కో కన్వీనర్ కోటపాటి సుబ్బమ్మ..

కడప : అఖిల భారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర మొదటి మహాసభలు ఫిబ్రవరి 12 13 తేదీలలో కడప నగరంలో అన్ని ఐఎంఏ హాల్లో నిర్వహించనున్నట్లు, ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా దగ్గరగా మీ మహిళా సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి (మాజీ ఎం.యల్.ఏ)పూర్ణిమ బిశ్వాస్ , జాతీయ కమిటీ సభ్యురాలు పి ఎస్ ఆర్ ఎస్ ప్రవళికలు హాజరుకానున్నట్లు ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూల నుండి మహిళ ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని అఖిలభారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర కో కన్వీనర్ సుబ్బమ్మ, జిల్లా కన్వీనర్ అరుణకుమారీ, హిమబిందు లు పిలుపునిచ్చారు. బుధవారం కడప నగరంలోని ఓం శాంతినగర్ నెలకొని ఉన్న ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుబ్బమ్మ అరుణకుమారీ, హిమబిందు లు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1939 సంవత్సరంలో ఈ దేశానికి సత్యాగ్రహాలతో నిరాహార దీక్షలతో స్వాతంత్రం సిద్ధించదని, సాయుధ పోరాటంతో మాత్రమే ఈ దేశానికి స్వాతంత్రం సిద్ధిస్తుందని నేతాజీ ఇండియన్ నేషనల్ ఆర్మీ ఐఎన్ఏ లో మహిళలకు స్థానం కల్పించడం కోసం "ఝాన్సీ లక్ష్మీ సేన" పేరుతో కెప్టెన్ లక్ష్మీ సైగల్ సారధ్యంలో మహిళా సాయుధ తిరుగుబాటు నిర్మాణం జరిగిందనీ,కాలక్రమంలో ఐఎన్ఏ సైన్యం 1943 అక్టోబర్ 26 నాటికి ఆజాద్ హింద్ ఫౌజ్ ఏ హెచ్ ఎఫ్ ప్రభుత్వం ప్రకటన చేయడం 1943 డిసెంబర్ 30న అండమాన్ నికోబార్ దీవులలో ఆజాద్ హింద్ ఫౌజ్ నూతన భారత ప్రభుత్వాన్ని స్థాపించడం జరిగింది. కార్యక్రమంలో రెండవ ప్రపంచ యుద్ధ పరిణామాల నేపథ్యంలో 1947లో బ్రిటిష్ వారు, వలసలను వదులుకొని నేతాజీ భయంతో ఈ దేశానికి షరతులతో కూడిన స్వాతంత్రం ప్రకటించడం జరిగిందనీ వారు పేర్కొన్నారు.మహిళా రిజర్వేషన్ బిల్లు, మహిళలకు ఆస్తి హక్కు,అంటరానితనం విద్యా,ఉపాధి ,ఉద్యోగాలకు రిజర్వేషన్లు కల్పించాలని , మహిళలపై అత్యాచారాలును నిరోధించడం, చట్టసభలలో సగభాగం ప్రాతినిధ్యం కల్పన కోసం కులము,ప్రాంతీయ ఏర్పాటు వాద తత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగిస్తున్నది, నేతాజీ ఆశయాలతో ఈ దేశాన్ని ప్రేమించాలి!ఈ దేశాన్ని మార్చాలి!ఈ దేశాన్ని రక్షించాలి! దేశభక్తి తో ముందుకు సాగాలి, అంతరాలు లేని సమ సమాజ స్థాపన వనరుల సమీకరణ జాతీయ కరణ భారత సోషలిస్టు సిద్ధాంతాల ఆధారంగానే పారిశ్రామిక అభివృద్ధితో పాటు వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని, నేతాజీ ఆశయాల పరిధిలో కార్యచరణలో భాగంగా 2014 విభజిత ఆంధ్రప్రదేశ్ లో ఏఐఏఎంఎస్ కార్యచరణ ప్రారంభించే క్రమంలో 2025 ఫిబ్రవరి 12 13 తేదీలలో 2 రోజులు పాటు ఐఎంఎ హాల్ కడపలో రాష్ట్ర మహాసభలు నిర్వహించ తలపెట్టడం, ఈ మహాసభలలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకునేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు హరిత అరుణ కుమారి పాల్గొన్నారు.

బలిజలకు 5 శాతం రిజర్వేషన్ ఇవ్వకపోతే ఆమరణ దీక్ష చేస్తా ఆగస్టు 15 గడువు

రాయలసీమ బలిజ సంక్షేమ ఐక్య పోరాట సమితి అధ్యక్షుడు సమత రాము..

కడప : రాయలసీమ బలిజ సంక్షేమ కొన్ని దశాబ్దాలుగా రాయలసీమలోని బలిజలకు అన్యాయం జరుగుతుంది బలిజలకు ఐదు శాతం రిజర్వేషన్ ఇవ్వకుంటే ఆమరణ దీక్ష చేస్తానంటూ రాయలసీమ బలిజ సంక్షేమ ఐక్య పోరాట సమితి అధ్యక్షులు సమత రాము పేర్కొన్నారు. బుధవారం ఈ సందర్భంగా వైయస్సార్ ప్రెస్ క్లబ్లో ఆయన మీడియాసమా వేశంలో మాట్లాడుతూ బలిజనులైన మమ్మల్ని రాజకీయ పార్టీలు కుంటున్నాయా అని ఆవేదన వ్యక్తం చేశారు. బలిజలను బీసీ లలో చేర్చాలని వైఎస్ ఆర్ ప్రయత్నం చేసారు. కానీ కాపులు అభ్యంతరాలను వ్యక్తం చేశారు.తరువాత అది జరగలేదన్నారు. 2014లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత 2 వేలు కోట్లు బలిజలకిఇస్తామన్నారు.అందుకే జగన్ పై కోపంతో చంద్రబాబు కి మద్దతు ఇచ్చామన్నారు. బలిజలు చంద్రబాబుకు, పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకం కాదు. ఇది విజ్ఞప్తిఅనుకోండ న్నారు.అల్టిమేటం అనుకోండి 5శాతం రిజర్వేషన్ ఇస్తామన్నారు. అప్పుడు పాలాభిషేకం చేసాం కానీ అమలు చేయలేదన్నారు. ఆగస్టు 15లోగా రిజర్వేషన్ ఇవ్వక పోతే ఆమరణ దీక్ష చేస్తాన్నారు. పవన్ కల్యాణ్ బలిజ లకు తీరని అన్యాయం చేశారాన్నారు. రాయలసీమలో నేతలు బలిజలను అణగదొక్కు తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి బలిజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బలిజ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్లో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

పులివెందుల : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తన నివాసంలో బుధవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తూ తన ఇంటి వద్దకు వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రజల నుండి వచ్చిన పలు వినతులను స్వీకరించి కొన్ని సమస్యలను తక్షణమే సంబంధిత అధికారులకు సిఫారసు చేసి మరికొన్నింటిని ఫోన్ ద్వారా సత్వరమే పరిష్కార మార్గం చూపే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాళ్ళనే రాష్ట్రం అభివృద్ధి చెందడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వంలో కుల మతం తారతమ్యం లేకుండా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, ఇచ్చినటువంటి హామీలను ఒకటొకటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నారని, రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ఎప్పటికప్పుడు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులన్నీ పూర్తి చేసే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందని వాటికి సంబంధించి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి తొందర్లోనే నిలిచిపోయిన అభివృద్ధి పనులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందులలో తన నివాసం వద్దకు వచ్చిన ప్రజా ఫిర్యాదులు స్వీకరించి సత్వరమే వారి సమస్యల పరిష్కారం మార్గం చూపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆరోగ్యం పరిశుభ్రత పై అవగాహన

పులివెందుల : పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆరోగ్యం మరియు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం ఉమెన్ సెల్ ఆధ్వర్యంలో జరిగినదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాసులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.శరణ్య (గైనకాలజిస్ట్) మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై విద్యార్థినీలతో చర్చించారు.రక్తహీనత సమస్యలు రుతు సమస్యలపై అవగాహన కల్పించారు. మహిళలు ప్రస్తుతం కుటుంబ నిర్వహణలో తమ ఆరోగ్యాలను నిర్లక్ష్యపరచుకోకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త వహించాలని అన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాల సమయంలో విద్యార్థినీలకు అనారోగ్య సమస్యలు ఉత్పన్నమైనప్పుడు కళాశాల ఉమెన్ సెల్ ద్వారా తగిన జాగ్రత్తలు తీసుకొని,డాక్టర్ ని సంప్రదించి తగిన నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. తదుపరి సంక్రాంతి సంబరాల సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు,వంటలు పోటీలకు బహుమతులు కొరకై ఆర్థిక సహాయం చేసిన ఎస్.బి.ఎస్ గార్మెంట్స్,షామార్ట్ మరియు పబ్బతి టెక్స్ టైల్స్ వారి ఆధ్వర్యంలో డా.శరణ్య , మా ఊరి సినిమా ప్రొడ్యూసర్ మంజునాథరెడ్డి,

ఫిల్మ్ మేకర్ హరి గెలుపొందిన విద్యార్థినీలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమానికి కళాశాల పిఆర్ఓ డా.సి.బాల నారాయణ, ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్.కె.విజయలక్ష్మి, డా.రాధిక, డా.రమీజా, హేమావతి ,లిఖిత,వాణి,ఆనందరావు,ప్రశాంతి,సువర్ణ,శిరీష, అధ్యాపక,అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

బోగల.గురమ్మ నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు



పులివెందుల : పులివెందుల పట్టణం లోని ప్రశాంతి నగర్ కి చెందిన బోగల గురమ్మ (80 సంవత్సరాలు) మరణించడంతో ఆమె కుమారుడు ఉపాధ్యాయులు మహేశ్వర్ రెడ్డి, కోడలు లక్ష్మీనరసమ్మ లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలు నివాసం వద్ద పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసిపోయే నేత్రాలు మట్టి పాలు కాకుండా నేత్రదానం చేయదలచిన వారు 9866727534 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియా లను సేకరించి అంధత్వం తో బాధపడుతున్న అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించే బృహత్కార్యాన్ని ప్రతి కుటుంబం ఒక కుటుంబ సంప్రదాయం గా అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం కృష్ణారెడ్డి, శ్యామ్ కుమార్ రెడ్డి, బంధువులు, సన్నిహితులు మరియు సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

మంత్రపుష్పం భాగవతుల కలశ ప్రదర్శన

పులివెందుల : పులివెందుల మండల పరిధిలోని నామాల గుండు వద్ద సిద్ధ లింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు ప్రత్యేక అలంకారంలో స్వామివారు దర్శనం ఇచ్చారు ఈ కార్యక్రమాల్లో భాగంగా మంత్రపుష్పం భాగవత్తుల కలశ ప్రదర్శన చివరి రోజు భాగవత పండితుల ఆధ్వర్యంలో ఘనంగా ముగిసింది అనంతరం భాగవత పండితులకు దుష్యాలతో సత్కరించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో భాగవత పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

పట్ట పగలే పబ్లిక్ గా అక్రమ ఇసుక రవాణా

నార్పల : నార్పల మండలంలో అడ్డు అదుపు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేపడుతున్నారు.పట్ట పగలే నడి పట్టణంలో ట్రాక్టర్లతో అక్రమ ఇసుక రవాణా చేపడుతున్నారు. సంబంధిత అధికారులు ఎవరు కూడా అక్రమ ఇసుక రవాణాపై నోరు మెదపడం లేదని మండల ప్రజలు,రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాగులు వంకలు నదుల ప్రాంతం నుంచి అత్యధికంగా అక్రమ ఇసుక రవాణా చేపడుతుండడంతో బోరుబావులలో నీరు ఎండిపోతున్నదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పచ్చని ప్రకృతికి గొడ్డలి పెట్టు..

అటవీ అధికారుల నిర్లక్ష్య వైఖరి ?

గార్లదిన్నె : పచ్చని ప్రకృతిని కబలిస్తూ ప్రకృతి వనరులను ఆదాయ వనరులుగా మార్చుకుంటూ ధనార్జన ముఖ్య ధ్యేయంగా కొందరు స్వార్థపరులు విచ్చలవిడిగా చెలరేగిపోతుంటే పట్టించుకోని అధికార యంత్రాంగం కళ్ళు మూసుకున్నట్టు వ్యవహరిస్తోంది. వివరాల్లోకి వెళితే అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం ఎగువపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ప్రకృతి వనరులైన పచ్చని చెట్లను విచ్చలవిడిగా నరుకుతూ సొమ్ము చేసుకుంటున్నారు. మండల పరిధిలోని ముంటిమడుగు,ఎగువపల్లి మరియు సింగనమల మండలం కల్లుమడి గ్రామం శివారులోని అటవీ ప్రాంతంలో నుండి విచ్చలవిడిగా కలపను నరుకుతూ ఎన్ హెచ్ 44 జాతీయ రహదారి గుండా బహిరంగంగా రవాణా చేస్తున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు చూసి చూడనట్టుగా మరియు పట్టించుకోనట్టుగా వ్యవహరించడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముడుపుల మాయలో అధికార యంత్రాంగం కళ్ళు మూసుకున్నట్టు వ్యవహరిస్తూ ఉండడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్లు మరియు లారీల ద్వారా వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. వాటిని బొగ్గుబట్టీల కోసం వినియోగిస్తూ తద్వారా లక్షల్లో సొమ్ము చేసుకుంటూ ప్రభుత్వ ఆదేశాలను మరియు నియమ నిబంధనలను గాలికి వదిలేస్తూ ధనార్జన ముఖ్య ధ్యేయంగా వారి ఆగడాలను కొనసాగిస్తూ ఉన్నారు.

సంబంధిత అధికారులకు పలుమార్లు స్థానికులు ఫిర్యాదు చేసిన వారు చర్యలు తీసుకోకపోగా కనీసం పట్టించుకోకుండా వ్యవహరించడం, అధికారులకు కూడా తగిన ముడుపులు అందుతున్నాయి అన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నాయి అంటూ స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. గంటల తరబడి జాతీయ రహదారిపై ట్రాక్టర్లు లారీల ద్వారా లోడ్ చేసుకొని నిలిపి ఉన్నప్పటికీ పట్టించుకోకపోవడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి పచ్చని చెట్లను నరికి సొమ్ము చేసుకునే వారిపై తగిన చర్యలు తీసుకొని ప్రకృతి వనరులను కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

వేలూరు పై రాక్షస మూక ల దాడికి పదేళ్లు.

పులివెందుల : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేలూరు శ్రీనివాసరెడ్డి పై అప్పటి వైకాపా రాక్షస మూకల దాడికి సాక్షాత్తు పది సంవత్సరాలు అయింది. 2014 సంవత్సరం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల ప్రచారంలో ఉన్న వేలూరు శ్రీనివాసరెడ్డి పై అప్పటి వైకాపా నాయకులు దాడి చేసి ఆయన వాహనాన్ని పెట్రోలు పోసి తగలబెట్టారు అయితే నాటి నుంచి నేటికీ కూడా ఎవరికి అదరక బెదరక ఆయన రాజకీయాలు చేస్తూ పులివెందులలో కాంగ్రెస్ పార్టీకి సేవలు చేస్తూనే ఉన్నారు కాంగ్రెస్ అంటే వేలూరు, వేలూరు అంటే కాంగ్రెస్ అని ప్రజలలో జీర్ణించుకుపోయారు ఒకప్పుడు వైయస్ అంటే కాంగ్రెస్ అంటే వైయస్ అనేలా నేడు పులివెందులలో వేలూరు ఉండడం గమనార్హం ఏదిఏమైనా వైకాపా నాయకుల దాడిలో ఆయన వాహనం దత్తమై నేటికి పదేళ్లు గడిచాయని తెలిపారు

ఎస్సీ బాలుర హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంతో విద్యార్థి మృతి

పరకాల : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో ఈతకు వెళ్లి విద్యార్థి మృతి చెందిన ఘటన మొగుళ్లపల్లి గ్రామ శివారులోని పెద్దవాగులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మొగుళ్ళపల్లి ఎస్సీ బాలుర హాస్టల్లో చదువుతున్న పురాణం సంతోష్ 9వ తరగతి విద్యార్థి సరదాగా ఈతకు వెళ్లి ఈత కొడుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు మృత దేహంతో రెండు గంటల పాటు ఎస్సి బాలుర వసతి గృహం ముందు ఆందోళన చేపట్టారు. సంఘటన స్థలానికి చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్, మొగుళ్లపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ సునీత,మండల తహసీల్దార్ జాలి సునీత, చేరుకొని బాధ్యులను గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని న్యాయం చేస్తామని నచ్చజెప్పడంతో మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం చిట్యాల సివిల్ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

చిన్న జాతరకు ముస్తాబవుతున్న మేడారం

ములుగు : జిల్లాలోని మేడారం చిన్న జాతరకు నేడు అంకురార్పణ చేయనున్నారు. వన దేవతల జాతర సందర్భంగా ఆలయ శుద్ధి నిర్వహించనున్నారు. మినీ జాతరకు ముందు జరిగే సంప్రదాయ పూజల్లో భాగంగా గుడిని శుద్ధి చేయనున్నారు. దీంతో చిన్నజాతర కోలాహలం మొదలు కానుంది కాగా ఈ నెల 12 నుంచి 15 వరకు చిన్న జాతర జరగనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ఏర్పాట్లు చేస్తోంది.

కర్ణ వెంకటలక్షుమ్మ నేత్రదానం

లింగాల : లింగాల మండలంలోని కర్ణపాపాయ పల్లి గ్రామానికి చెందిన కర్ణ వెంకటలక్షుమ్మ (60 సంవత్సరాలు) ఆమె కుమారులు రాజవర్ధన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, కుమార్తె రూపా దేవి, కోడళ్ళు శ్రీదేవి, శారదా, శివారెడ్డి, మనవరాలు చరిత లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి,బంధువులు లేదా సన్నిహితులు ఎవరు మరణించిన నేత్ర దానానికి వయసు పరిమితం కాదని, అంధత్వం తో ఈ లోకాన్ని చూడలేక పోతున్న అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించాలనే సంకల్పం తో 9866727534 లేదా 7093204537 లకు సంప్రదించి, ఈ పుణ్యకార్యానికి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి అంధరహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, గ్రామస్థులు,బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

పొలంపిలుస్తుంది కార్యక్రమం

మండల వ్యవసాయ అధికారి రమేష్

లింగాల : లింగాల మండలంలోని గునకనపల్లి గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమంలో రబీలో సాగు చేసిన వేరుశెనగ పంటను మండల వ్యవసాయ అధికారి రమేష్ క్షేత్రస్థాయిలో ఆయా గ్రామా రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. వ్యవసాయధికారి రమేష్ మాట్లాడుతూ రబీలో సాగు చేసిన వేరుశెనగ పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే వేరుశెనగ పంటలో పసుపు జిగురు అట్టలు అమర్చడం వలన తెల్ల దోమ, పచ్చ దోమ ఉధృతిని తిగించుకోవాలని తెలిపారు. అలగే 45 రోజుల పంట దశలో ఎకరానికి 200 కిలోల జిప్సం వేసుకోవడం వలన నూనే శాతం పెరిగి దిగుగుబడి పెరుగుతుందని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది గోపి మరియు గ్రామ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఎగువ పల్లి గ్రామంలో కోడిపందెం

ఆడుతున్న వారిని పట్టుకున్న ఎస్ఐ

లింగాల :లింగాల మండలంలోని ఎగువపల్లి దిగువపల్లి మధ్య లో మామిడి చెట్ల వద్ద కోడిపందెం ఆడుతూ ఉండగా సమాచారం తెలుసుకున్న పోలీసులు కోడిపందెం ఆడుతున్న వారిని దాడి చేసి పట్టుకున్నారు. ఇద్దరు మాత్రం దొరికినట్టు మిగతావారు పారిపోయినట్టు సమాచారం. వారి వద్ద నుండి రెండు కోళ్లు,5200 రూపాయలు నగదు దొరికినట్టు, అలాగే,వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు . ఎస్ఐ,మాట్లాడుతూ కోడిపందెం ఆడుతూ పారిపోయిన వారిని వెంటనే పట్టుకుంటామని ఆయన అన్నారు. అలాగే మండలంలో ఎక్కడైనా కోడి పందాలు ఆడిన, జూదాలాడిన, అక్రమంగా బెల్ట్ షాపులు పెట్టిన, ఇలాంటి వారిపై, ఉక్కుమా ఉక్కు పాదం మోపుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మండల కేంద్రంలో నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

ఆత్మకూర్ : ఆత్మకూరు మండల కేంద్రంలో పోచమ్మ సెంటర్ వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ 2025-26 లో 12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు పన్ను రద్దు చేసిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్. పగడాల కాళీ ప్రసాద్ రావుహాజరై బిజెపి నాయకులతో కలిసి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతుందని కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులుగాచెప్పుకుంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సాయంతోనే మామునూరు ఎయిర్ పోర్టు కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కేంద్ర ప్రభుత్వ చొరవే అని కేంద్ర నిధులతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద పస లేదనికేంద్ర ప్రభుత్వ సహకారం లేని పథకం ఏంటో చెప్పాలన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా పేదలు మధ్యతరగతి ప్రజలు ఉద్యోగులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఇప్పటికైనా డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని లేదంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షుడు సముద్రాల రవి, కిసాన్ మోర్చా కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, బీజేవైఎం అధికార ప్రతినిధి ఊగ సాయికృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ గట్టు వేణు, మండల ప్రధాన కార్యదర్శి భయ్యా పైడి, ఆచార్య, బిజెవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి టీంగిలికారి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ భయ్యా రమరాజు, మండల కార్యదర్శి రవ్వ శివప్రసాద్, బూత్ అధ్యక్షుడు పోగుల యాదగిరి, బోరిగం వీరన్న, ఎస్ డిసర్దార్, పిట్టల స్వామి, కుక్కల కుమారస్వామి భయ్యా శ్రీనివాస్ కుక్కమూడి కిరణ్ లకిడే నాగరాజు బత్తిని వీరస్వామి బిజెవైఎం ప్రధాన కార్యదర్శి బండి శ్రావణ్ కుమార్ వజ్ర రవికుమార్ బలభద్ర సాయిరాం గుండెబోయిన మధు, కుక్కల సదానందం, గుండబోయిన రఘుపతి, బయ్య మాలగం, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు డి - యువకుడు మృతి

వల్లూరు : మండల పరిధిలోని కడప తాడిపత్రి జాతీయ రహదారి రామిరెడ్డి కొట్టాలు గ్రామం వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొట్టిన సంఘటనలో యువకుడు మృతి చెందాడు, పోలీసులు ఇచ్చిన వివరాల మేరకు కమలాపురం కు చెందిన ముగ్గురు యువకులు ఆధార్ కార్డు అప్డేట్ పరపస్ కోసం కడపకు వెళ్లి ద్విచక్ర వాహనంలో ముగ్గురు యువకులు వస్తుండగా రామిరెడ్డి కొట్టాలు గ్రామం దాటగానే టీజీపల్లి నుంచి ఎదురుగా ద్విచక్ర వాహనంలో ఒక వ్యక్తి రావడంతో ప్రమాదవశాత్తు రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో కమలాపురంకు చెందిన యువకుడు చందు 18 అక్కడికక్కడే తల పగిలి మృతి చెందాడు, మృతునికి అమ్మ నాన్న ఒక తమ్ముడు ఉన్నట్లు సమాచారం, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తము కడప రిమ్స్ కు తరలించి కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపరు..

రాష్ట్ర సచివాలయాల శాఖామంత్రిని కలిసిన ఆర్ ఈ ఎఫ్,జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజ్.

విజయవాడ, : సచివాలయంలో, రాష్ట్ర సచివాలయం శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిని కలిసి సచివాలయాలలో పనిచేస్తున్న న్యాయ శాస్త్రం చదివిన ఉద్యోగులు మరియు న్యాయవాదిగా కోర్ట్ ప్రాక్టీస్ చేసిన ఉద్యోగుల ప్రతిభను వినియోగించుకోవాలని రిప్రజెంటేషన్ ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, ఓఎస్ డి,అధికారికి రిప్రజెంటేషన్ ఇచ్చి వివరించడం జరిగింది. సానుకూలంగా స్పందించి సరైన నిర్ణయం తీసుకుంటామని మాట్లాడడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ విజన్ - 2047 లక్ష్యం, సచివాలయ హేతుబద్ధీకరణ జీవో ఎమ్ ఎస్ 01 లో భాగంగా సచివాలయం ఉద్యోగులలో ఎంతోమంది లా,లో అపారమైన ప్రతిభ కలిగి ఉన్నారు.ప్రస్తుతం ప్రభుత్వ అన్ని శాఖలలోనూ లీగల్ అడ్వైసర్స్ , లీగల్ ఆఫీసర్స్ , లీగల్ అసిస్టెంట్స్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి వాటిల్లో ప్రమోషన్లకు అవకాశాలు కల్పిస్తూ, ఇతర మార్గాలలో ఈ పోస్టుల్లో పనిచేసే విధంగా ఉద్యోగుల అభీష్టం మేరకు రాష్ట్ర సచివాలయం, జిల్లాస్థాయి ఆఫీసులు ,జిల్లా కలెక్టరేట్లు, రెవెన్యూ కోర్టులలో, వివిధ స్టాండింగ్ కౌన్సిల్లు,మండల ఆఫీసులు, అన్ని శాఖలలోనూ సివిల్ మరియు క్రిమినల్ సమస్యలు నోటీసులు, ప్రతి సమాధానాలు, ఉద్యోగుల సంబంధించిన సివిల్ ,క్రిమినల్ వివాదాలు కేసులు, పరిపాలనా నిమిత్తం వివాదాలు-కేసులు వంటి సమస్యల పైన, ప్రైవేటు వ్యక్తులతో పనిచేయించుకొని అధిక ప్రభుత్వ ధనాన్ని వృధా చేసుకోవడం జరుగుతుంది. అలా ప్రభుత్వ ధనం వృధా చేయకుండా సచివాలయం ఉద్యోగుల్లో న్యాయవాదిగా లా ప్రాక్టీస్,చేసినవాళ్లు,ఎల్ ఎల్ బి,చదివిన వాళ్లకు ఈ అవకాశం కల్పిస్తే ప్రభుత్వ ధనం వృధా కాదని అదే విధంగా , సచివాలయం ఉద్యోగుల ప్రతిభను వినియోగించుకోవడానికి మంచి అవకాశం ఉందని ,సచివాలయం ఉద్యోగులు భావిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాము. పై సమస్యకు సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ నాగభూషణం, సలహాదారుడు గొల్ల నాగరాజు కి మరియు మొహమ్మద్ రఫీ కి ధన్యవాదాలు.

చిత్రలేఖనంలో చిన్నారులకు బంగారు పతకాలు..

దేశ పురోభివృద్ధి సాధించడంలో విద్య తో పాటు కళలు కూడా ఎంతో అవసరమని , -మనిషి సృజనాత్మక జీవితంకోసం కళలు, సాహిత్యం ఎంతో దోహదపడుతాయని " ఉపాధ్యాయులుకి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు..

అనంతపురం జిల్లా: : గార్లదిన్న మండలం కోటంకకు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయని మణిమాల మాట్లాడుతూ "ఆట పాటలతో పాటు కళలు కూడా పిల్లలు అభ్యసించాలని, అప్పుడే పిల్లలు పరిపూర్ణమైన వ్యక్తులు కాగలరని" పాఠశాల ప్రధానో పాధ్యాయుడు నాగరాజు అన్నారు. మర్తాడు గ్రామ ప్రాథమిక పాఠశాల లో జరిగిన "చిత్రలేఖన పోటీలో గెలుపొందిన చిన్నారులకు అభినందన సభ" లో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. ముంబాయి లోని మాస్టర్ ఆర్ట్ కాంపిటీషన్ వారు జనవరి నెలలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో పాఠశాల చిన్నారుల ఎంట్రీలు పంపడం జరిగింది. వారిలో ప్రతిభా వంతులకు పురస్కారాలు పోస్ట్ ద్వారా పంపారు. వీటిని బుధవారం రోజు పాఠశాలలో అందచేశారు. గెలుపొందిన చిన్నారులు:- బానుప్రకాష్, ఆయేషా, యామిని,హసీనా,సదర్న్, జాస్మిన్, రేణుకుమార్, యామిని,శిరీషా, వంశీకృష్ణ, హర్షద్,ఆసియా,మేఘనా,నీరజ్,భార్గవి,ముస్కాన్, ఉదయశ్రీ, నాగచైతన్య, జస్ కుమార్, లోకేశ్వరి, కాశీం బహుమతులు అందుకున్నారు.

వీరిని ప్రోత్సాహించిన ఉపాధ్యాయుడు వెంకట రమణను అభినందించారు. వెంకట రమణ ను ,పతకాలు సాధించిన చిన్నారులను మండల ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. విద్యార్థి నేస్తం సభ్యులు పరిమళ, సుజాత, తేజరాణి, వంశీ, సునీల్ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పురస్కార గ్రహీత శ్రీమతి సంధ్యారాణి గారికి మర్తాడు పాఠశాల ల ఉపాధ్యాయ బృందం ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, వసుంధర, ఆదినరసమ్మ, కమిటీ ఛైర్మన్ రాము, వైస్ ఛైర్మన్ ప్యారీ, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు , మా పాఠశాలపొరుగున ఉన్న పాఠశాల ల ఉపాధ్యాయులు రామకృష్ణ, లక్ష్మీ నరసు, సురేష్, షెంషేర్ బాబా ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడు నీ తల్లిదండ్రుల వద్దకు చేర్చిన పోలీసులు .

కనేకల్ :కనేకల్ గ్రామంలోన సాయంత్రం మూడేళ్ల బాలుడు తప్పిపోయి చెరువుకట్ట దగ్గర ఏడుస్తూ ఉండగా అక్కడ ఉన్నవారు గమనించి విలేకరి ప్రకాష్ కు సమాచారం ఇవ్వడంతో పోలీసుల సహాయంతో బాలుడిని వారి బంధువులకు వద్దకు పోలీసులు తెలిపిన వివరాల మేరకు కనేకల్ గంగలాపురం పోయే దారిలో చెరువు కట్టపై గల నాగుల దేవాలయం ముందు మూడేళ్ల లోపు బాలుడు ఏడుస్తూ దారిన పోతున్న విజయానంద మరియు కరబసి అనే వారికి కనిపించగా విలేకరి ప్రకాష్ కు ఫోన్ ద్వారా వారికి తెలుపగా బాలుని తన షాపు దగ్గరకు తీసుకొని రావాలని చెప్పడంతో బాలుని వెంటబెట్టుకొని షాపు దగ్గరికి పిల్చుకొని వచ్చారు. ఆ బాలుడు మూడేళ్లలోపు ఉండడం వలన వచ్చిరాని మాటలతో గులిపాళ్యం గ్రామమని తల్లి మౌనిక అని చెబుతూ ఉన్నాడు. మిగతా వివరాలు చెప్ప లేకపోతున్నాడు బాలుడు .వెంటనే విలేకరి ప్రకాష్ ఏఎస్ఐ ఈశ్వరయ్యకు సమాచారం ఇవ్వగా వెంటనే షాపు దగ్గరికి వచ్చిన ఏఎస్ఐ అధికారులకు సమాచారం అందించి గుల్యా పాల్యం గ్రామానికి ఫోన్ ద్వారా సంప్రదించి విచారణ చేపట్టారు. అన్ని వాట్సప్ గ్రూపుల లోనూ ఫేస్బుక్ లో సూర్య విలేఖరి పోస్ట్ చేయడం ద్వారా అనతి కాలంలోనే ఆ బాలుడు కు సంబంధించిన వారు షాపు దగ్గరికి వచ్చారు. ఆ బాలుడిది మాల్యం గ్రామం కనేకల్ మండలం అని చెప్పారు. ఆ బాలుడు తాత బాలుడిని తీసుకొని పోయి చెరువు కట్ట దగ్గర కట్టపై పడుకోబెట్టి ఎక్కడికో వెళ్లి పోయాడు. అని బంధువులు తెలిపారు. వారి బంధువులకు ఆ బాలుడిని ఏఎస్ఐ ఈశ్వరయ్యకు అప్ప జెప్పారు. తర్వాత అక్కడున్న వారందరూ విలేకరి ప్రకాష్ కు మరియు ఎస్ఐ, ఈశ్వరయ్య కు ఆ బాలుడు బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు.

వైసీపీ నుండి టీడీపి లోకి మంత్రి సవితమ్మ,సమక్షంలో యర్రగుంట గ్రామం,మాజీ సర్పంచ్ వెంకట రామప్పతో పాటు మరో 5 కుటుంబాలు చేరిక.

పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం యర్రగుంట గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ వెంకట రామప్పతో పాటు మరో 5 కుటుంబాలు వైసిపి పార్టీ వీడి లిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖ మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ సమక్షంలో తెలుగుదేశంలోకి పార్టీ చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి సవిత.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న నల్లచెరువు మేజర్ పంచాయతీ సర్పంచ్ పంచరత్నమ్మ ను అభినందించిన జిల్లా కలెక్టర్.

పుట్టపర్తి, : ఉత్తమ సర్పంచ్ అవార్డును అందుకున్న పంచరత్నమ్మ అభినందించిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్. బుధవారం స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ ఛాంబర్ నందు అవార్డు గ్రహీత జిల్లా కలెక్టర్ నుమర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఆమెకి అభినందనలు తెలియజేశారు.నల్లచెరువు మండలం మేజర్ పంచాయితీ సర్పంచ్ పంచరత్నమ్మ ఢిల్లీలో జనవరి 26వ గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన సర్పంచ్ పంచరత్నమ్మకు ఉత్తమ కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వారి చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన అనేక సంక్షేమ ఫలాలను మా పంచాయతీలో చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సమత, పంచాయతీ కార్యదర్శి నరేష్, డివిజన్ పంచాయతీ అధికారి కదిరి అంజనప్ప, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీ మరియు దీపం -2 పథకం పైన జిల్లా సంయుక్త కలెక్టరు,

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం.

పుట్టపర్తి, : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పౌరసరఫరాల కమీషనర్ వారు రేషన్ పంపిణీ మరియు దీపం - 2 పథకం పైన సంయుక్త కలెక్టరు, జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా పౌరసరఫరాల కార్పోరేషన్ మేనేజరు మరియు సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్లు తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేసము నందు ప్రజలకు ఎమ్ డి యూ,వాహనములు మరియు రేషన్ డీలర్లు ద్వారా పంపిణీ చేయు నిత్యావసర సరుకులులో ఎలాంటి అక్రమ లావాదేవులకు తావు లేకుండా నిష్పాక్షికంగా పంపిణీ చేయవలసినదిగా జిల్లా అధికారులకు మరియు మండల అధికారులకు దిశానిర్దేసము చేసినారు, మరియు రేషన్ బియ్యము అక్రమ రవాణా జరుగకుండా తగు చర్యలు తీసుకోనవలసినదిగా తెలిజేశారు.

అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి, గంగారామ్.

-పార్కింగ్ స్థలం, విశ్రాంతి గదుల కోసం స్థలాల పరిశీలన.

-ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలో చేపట్టనున్న కార్యక్రమాలపై సూపరిండెంట్ వెంకటేశ్వర రావుతో చర్చించిన గంగారామ్.

అనంతపురం : అనంతపురంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్న పార్కింగ్ సమస్యను తొందరలోనే పరిష్కరిస్తామని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారం పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిని హాస్పిటల్ సూపరిండెంట్ వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యుడు రత్నమయ్య లతో కలిసి కోనంకి గంగారం పరిశీలించారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో నిత్యం వందలాదిమంది ప్రజలు వస్తుంటారని, పార్కింగ్ సమస్య, విశ్రాంతి గదులు సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారాన్నారు. వాటికోసం స్థలాల పరిశీలన చేస్తున్నామన్నారు. నేడు హాస్పటల్ సూపర్డెంట్ వెంకటేశ్వరరావు తో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. వేసవికాలం రానున్న నేపథ్యంలో హ

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలు లేబర్ కోడ్లు రద్దు చెయ్యాలి

భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ

నంద్యాల : నంద్యాల పట్టణంలో హరిజనవాడ లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించినారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కమిటి సభ్యులు అబ్దుల్ ఆలాం హాజరైనారు అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, లేబర్ కోడ్లు రద్దు చేయాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం 13 నెలలు పాటు సాగిన రైతు ఉద్యమం సందర్భంగా రాతపూర్వకంగా ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలివేయడం దుర్మార్గమని దుయ్యబట్టారు. రైతు ఉద్యమానికి తలవంచి రద్దు చేసిన చట్టాలలోని విధానాలతోనే తిరిగి కొత్త చట్టాలుగా తీసుకువస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన సహకార చట్టం, వ్యవసాయ సాంకేతిక చట్టం రైతాంగాన్ని కార్పొరేట్ కంపెనీల పెత్తనం క్రిందకు తెచ్చేందుకు చేసినవే అని దుయ్యబట్టారు. సహకార చట్టంలో చేసిన మార్పుల వల్ల సహకార పరపతి సంఘాలు, పాడి సహకార సంఘాలు, మత్స్య సహకార సంఘాలను కార్పొరేట్ కంపెనీల గొడుగు క్రిందకు చేర్చడమే లక్ష్యంగా ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా జారీచేసిన వ్యవసాయ మార్కెట్ల జాతీయ విధానం చట్టం ప్రకారం మొత్తం విధానాలను వ్యవసాయాధారిత పరిశ్రమాధిపతులు, ఎగుమతి, దిగుమతి దారులు, విదేశీ వ్యాపారులు రైతుల పంటలను స్వేచ్ఛగా కొనుగోలు చేయడం, నిల్వ చేసుకోవడం, ఎగుమతి చేసుకోవడానికి అనుకూలంగా ఉన్నాయని అన్నారు. ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తుందని, విద్యుత్ సవరణ చట్టాన్ని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు పూనుకుంటోందని విమర్శించారు. రైతులు కోరుతున్న సి2ం50 ప్రకారం మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం, రైతులు, వ్యవసాయ కార్మికుల రుణ విముక్తి చట్టం, ఆహార భద్రత చట్టం కొనసాగింపు, ఉపాధి హామీ పథకం విస్తరణ, కౌలు రైతులకు రక్షణ కల్పించడంతో పాటు, కార్మికులకు నష్టకరమైన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దు చేయించడం కోసం మరింత తీవ్రంగా పోరాడవలసి ఉన్నదని అన్నారు. అనంతరం కర్నూల్ నంద్యాల ఉమ్మడి జిల్లాల కార్యదర్శి గా గాలి రవిరాజ్ ను ఎన్నుకున్నారనీ తెలిపారు

తిరుమలలో ఆకట్టుకున్న ధర్మవరం మానస నృత్య కళాకేంద్రం ప్రదర్శన

ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం చిత్తూరు జిల్లాలోని తిరుమల పుణ్యక్షేత్రంలో రథసప్తమి సందర్భంగా బ్రహ్మోత్సవాల యొక్క కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని ఎస్బిఐ కాలనీకి చెందిన మానస నోకియా కళాకేంద్రం బృందం వారు ఆలపించిన పాటలు, వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మానస నృత్య కళా కేంద్రం గురువు మానస మాట్లాడుతూ తిరుమలలో ఇటువంటి బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి మాకు ఆహ్వానం అందడం జరిగిందని అందుకే ఈనెల నాలుగవ తేదీన తిరుమలలో ప్రదర్శన ఇవ్వడం జరిగిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గురువు మానస వెంకటేశ్వర స్వామి వేషధారణలోనూ కృష్ణ అన్నమయ్య వేషధారణ అందర్నీ అలరారించాయి. ఈ కార్యక్రమంలో మొత్తం 25 మంది శిష్య బృందం పాల్గొనడం జరిగిందని తెలిపారు. తదుపరి బృంద నాట్యంతో పాటు కోలాట ప్రదర్శనలతో కూడా తాము నిర్వహించడం జరిగిందని తెలిపారు. స్వామివారి ఆశీర్వాదంతో కార్యక్రమం దిగ్విజయంగా ముగిసిందని తెలిపారు. ఇటువంటి అవకాశాన్ని తిరుమల దేవస్థానం వారు మాకు ఇవ్వడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు.

మార్చి 8 జాతీయ లోక్ అదాలత్

లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జూనైద్ అహ్మద్ మౌలానా

శ్రీకాకుళం : రానున్న లోక్ అదాలత్ ను ప్రజలు ఉపయో గించుకోవాలని వారి వారి న్యాయ వాదులతో

సమీక్షించి ఇరు పార్టీలు రాజీ మార్గాలను ఎంచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జూనైద్ అహ్మద్ మౌలానా కోరారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవఅధికారి సంస్థ వారు స్థానిక జిల్లా కోర్టు భవనం నందు రాబోవు జాతీయ లోక్ అదాలత్ మార్చి 08 ను ఉద్దేశించి ప్రజలు రాజీ పడదగ్గ సివిల్, క్రిమినల్ కేసులు రాజీ చేసుకోవడానికి చక్కటి అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి న్యాయ సేవాధికార సంస్థ ఆర్.సన్యాసి నాయుడు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల ఆగడాలను అరికట్టండి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు.

ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని బజాజ్, శ్రీరామ్ చిట్, టీవీఎస్ ప్రైవేట్ ఫైనాన్స్ లాంటి కంపెనీల ఆగడాలను అరికట్టాలని కోరుతూ డి.ఎస్.పి హేమంత్ కుమార్ కు వినతి పత్రాన్ని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూధర్మవరం పట్టణంలో పలు ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల ఏజెంట్లు కస్టమర్లతో ఇష్టానుసారంగా అవలంబిస్తున్నారు అని,ఒక కంతు పెండింగ్ ఉన్న దాదులు చేయడం, దుర్భాషలాడడం ఇంటి దగ్గరికి వెళ్లి మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం జరుగుతున్నది అని తెలిపారు.వారి ఏజెంట్లు ఓ గ్రూప్ ముఠాగా తయారై అమాయకమైన ప్రజల ఇంటి దగ్గరికి వెళ్లి వారి ఆర్థిక ఇబ్బందులు ఆసరాగా చేసుకుని, వారే లోన్ కల్పించి, వడ్డీ మీద వడ్డీ వేసి, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని తెలిపారు.ఒకటి రెండు కంతులు పెండింగ్ ఉండడంతో ఈ ముఠా సభ్యులంతా కలిసి వారిపై దాడి చేయడం, వారి ఇంట్లో వస్తువులను తీసుకురావడం, ఆడవారిని అసభ్యంగా ప్రవర్తించడం పట్టణంలో చాలా జరుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే చేనేత పరిశ్రమ పరిస్థితి తీవ్ర సంక్షేమంలో కూరుకుపోవడంతో చేనేత కార్మికులనే టార్గెట్ చేసుకొని ప్రైవేట్ ఫైనాన్స్ వారు ఇష్టానుసారంగా అవలంబిస్తున్నారు అని మండిపడ్డారు. వీరు చేస్తున్న దోపిడీకి చాలామంది ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి ఏర్పడుతోందని బాధని వ్యక్తం చేశారు. చాలా మంది ఏజెంట్లు వారి కస్టమర్ తో కంతు అమౌంట్ కట్టించుకొని ఫైనాన్స్ కంపెనీకి కట్టకుండా, కట్టినట్టుగా వారి కస్టమర్ కి కట్టాము అని రసీదు కూడా ఇవ్వకుండా మభ్యపెట్టి, కంపెనీ నుండి కాల్స్ రాకుండా చేసి కస్టమర్స్ ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని తెలిపారు. ఇన్ని జరుగుతున్న కూడా ఏజెంట్స్ మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదు అని మండిపడ్డారు.ఇప్పటికైనా సరే వారు ఉన్నటువంటి నామ్స్ ను లీగల్ ద్వారా పరిశీలించి, వారిపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి రమణ, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా అధ్యక్షులు పొలాల లక్ష్మీనారాయణ, జిల్లా గౌరవాధ్యక్షులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండండి

సానుకూల దృక్పథంతో వ్యవహరించండి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల,: బాధ్యతలు స్వీకరించిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలతో అనుకూల దృక్పథం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో లైఫ్ కోచ్ మోటివేషన్ స్పీకర్ డాక్టర్ ఎన్.రాంబాబు నిర్వహించిన స్ట్రెస్ మేనేజ్మెంట్, పాజిటివ్ థింకింగ్ పై జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ఏర్పాటుచేసిన ఓరియంటేషన్ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డిఆర్ఓ రామునాయక్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజలు ఎంతో నమ్మకంగా ఉంటారని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలతో అనుకూల దృక్పథం కలిగి సత్సంబంధాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతోపాటు, ప్రజాప్రతినిధులు, క్రింది స్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకొని ప్రభుత్వం జారీ చేస్తున్న సర్వీసులను మెరుగైన రీతిలో ప్రజలకు అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పరంగా ఏదేని అంశం తనకు సంబంధించినది కాదని త్రోసిపుచ్చకుండా ప్రజలకు ఏ రీతిలో సర్వీసులు అందించగలమో ఆలోచించి మానవతా దృక్పథంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సహ ఉద్యోగులు, క్రింది స్థాయి సిబ్బంది ఉన్నతాధికారులతో సత్సంబంధాలు కలిగి షట్ చక్ర బంధంతో పనులు చేస్తే విజయాలు సాధ్యమవుతాయని కలెక్టర్ తమ అభిప్రాయాన్ని వెల్లబుచ్చారు. గంభీరత్వానికి పోయి ప్రతికూల దృక్పథాలతో పనిచేస్తే ఆత్మసంతృప్తికి ఆటంకం ఏర్పడుతుందని కలెక్టర్ తెలిపారు. తాము నిర్వహిస్తున్న విధులపై పట్టు సాధిస్తేనే ఉన్నత స్థితికి వెళ్లగలమని కలెక్టర్ సూచించారు. మనం చేసే ఉన్నతమైన ఆలోచననే ఫలితాలను తీసుకొస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం లైఫ్ కోచ్ అండ్ మోటివేషన్ స్పీకర్ డాక్టర్ ఎన్. రాంబాబు మానసిక ఒత్తిడి, శారీరిక ఒత్తిడి తగ్గించుకునే అంశాలపై క్లుణ్ణంగా వివరించారు. క్షమించే గుణం, కృతజ్ఞతా భావం, ఆహారపు అలవాట్లు, ఆధ్యాత్మిక భావనలు కలిగి ఉంటే ఒత్తిడికి గురి కావాల్సిన ఆవశ్యకత ఏర్పడదన్నారు.

కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని

సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.అమ్మన్నాయుడు,

శ్రీకాకుళం : పి.తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి డిమాండ్ చేసారు. లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మిక హక్కులు పరిరక్షించాలని, ఆహార పంటలకు కనీస మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని కోరుతూ సిఐటియు, కార్మిక రైతు సంఘాలు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ముందుగా ఆర్ంబి రోడ్ నుండి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం ముందు నుంచి కార్మికవర్గం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రప్రభుత్వం రద్దుచేసిందని అన్నారు. కోవిడ్ కాలంలో దుర్మార్గంగా పార్లమెంట్లోను, బయట ఎటువంటి చర్చ జరగకుండా లేబర్ కోడ్లను ఆమోదించిందని అన్నారు. మోడీ 3వ ప్రభుత్వంలో అమలు చేయడానికి సిద్ధంగా ఉందని ఎప్పుడైనా అమలు ఉత్తర్వులు ఇస్తామని ఇటీవల ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారని ఆందోళన వ్యక్తం చేసారు. కార్మికవర్గానికి ప్రస్తుతం వున్న కొద్దిపాటి హక్కులను కుదించడమే లేబర్ కోడ్ ల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. కార్మికహక్కులు కాలరాసి పెట్టుబడిదారులకు పెద్దపీట వేయడానికి లేబర్ కోడ్లు వచ్చాయని అన్నారు. కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా పనిచేయించి దోపిడీని మరింత తీవ్రతరం చేయడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం పూనుకున్నదని అన్నారు. కార్మికులను హైర్ ఫైర్ పద్ధతిలో ఇష్టం వచ్చినట్లు తొలగించవచ్చని, ఫిక్స్డ్ టెర్మ్ ఎంప్లాయ్మెంట్ పేరుతో పర్మినెంట్ కార్మికులను నోటీసు ఇవ్వకుండా, తొలగింపు బెనిఫిట్స్ ఇవ్వకుండా తొలగించవచ్చుని, కంపెనీల లేఆఫ్, లాకౌట్, మూసివేతలు 300 మంది లోపు ఉంటే ప్రభుత్వ అనుమతి అవసరం లేదని దీని వల్ల 90% మంది కార్మికులు చట్టపరిధికి బయటకు వెళ్తారని అన్నారు. కార్పొరేట్లు కోరుతున్నట్లు పనిగంటలు ఇష్టం వచ్చినట్లు పెంచవచ్చు. అందుకే ఎల్ టి యజమాని సుబ్రమణ్యన్ నేడున్న నెలకు 48 గంటల బదులు 90 గంటలు కార్మికులు పనిచేయాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. గతంలో అత్యవసర సర్వీసుల్లోనే సమ్మెనోటీసు ఇవ్వాలి. కాని నేడు అన్ని రంగాలకు విస్తరింపచేశారని అన్నారు. మరోవైపున యజమానులు ఏ చట్టాల అమలును ఉల్లంఘించినా తనిఖీలు లేకుండా చేశారని అన్నారు. అందువల్లే ప్రతి రోజు కార్మికులు ఫ్యాక్టరీల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. లేబర్ కోడ్ లు వల్ల ప్రాణానికే భద్రత లేకుండా పోయింది. యజమానులకు గతంలో ఉన్న జైలు శిక్షలు లేకుండా చేశారని అన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ, బోనస్, కనీస వేతనాలు అమలు లాంటి ప్రాథమిక చట్టాల అమలుకు అధోగతి పట్టిందని అన్నారు. ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మోహనరావు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.సింహాచలం మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని అన్నారు. వ్యవసాయానికి, గ్రామీణాభివృద్ధికి నిధులు తగ్గించారని అన్నారు. ఉపాధి హామీ పథకానికి సరిపడా నిధులు కేటాయించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎన్.వి.రమణ, అల్లు.సత్యన్నారాయణ, ఆర్.ప్రకాష్, కె.సూరయ్య, పి.గోపి, అంగన్వాడీ యూనియన్ కె.కళ్యాణి, రాజేశ్వరి, ఆశ వర్కర్స్ యూనియన్ డి.ధనలక్ష్మి, పి.జయలక్ష్మి, మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ బి.ఉత్తర, సుశీల, వి.లక్ష్మీ, వివిధ యూనియన్ ల నాయకులు డి.వాసుదేవరావు,టి. త్రినాథరావు,ఎల్.రామప్పడు, మన్యం. రమణ, రవికుమార్, వెంకటరమణ, బి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

రోగుల సంతృప్తే సేవలకు ప్రాతిపదిక

సూపరింటెండెంట్లు, ప్రిన్సిపాళ్లు, అడ్మినిస్ట్రేటర్లు సమన్వయంతో పనిచేయాలి

30 పాయింట్ల కార్యాచరణ ప్రణాళికను మరింత పటిష్టంగా అమలు చేయాలి

ఏపీ సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం : అమరావతి ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవల విషయంలో రోగులు సంతృప్తి చెందడమే ప్రాతిపదికగా డాక్టర్లు పనిచేయాలని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రుల్లో(జిజిహెచ్‌లు) సూపరింటెండెంట్లు, ప్రిన్సిపాళ్లు, అడ్మినిస్ట్రేటర్లు సమన్వయంతో పనిచేసినప్పుడే మెరుగైన ఫలితాల్ని సాధించగలుగుతారన్నారు. రాష్ట్రంలోని అన్ని జిజిహెచ్‌ల సూపరింటెండెంట్లతో ఐవిఆర్ ఎస్ ఫీడ్ బ్యాక్ పై బుధవారం వెలగపూడి ఏపి సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారా, పరిశుభ్రత, మందుల సరఫరా, సిబ్బంది ప్రవర్తన, అవినీతి తదితర అంశాలపై ఐవిఆర్ ఎస్ సర్వేలో వచ్చిన ఫీడ్ బ్యాక్ మేరకు ఎక్కడెక్కడ లోపాలున్నాయో సవరించుకుని సేవల్ని మెరుగుపర్చుకోవాలని మంత్రి సూచించారు. ప్రభుత్వాసుపత్రుల్లో 30 పాయింట్ల కార్యాచరణ ప్రణాళిక అమలు విషయంలో కొంతమేర ప్రగతి కనిపించినప్పటికీ మరింత పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో స్ట్రెచర్లు, వీల్ చెయిర్లు లేక గర్భిణిలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కోవడం వంటి చిన్న చిన్న సమస్యల పట్ల దృష్టి సారించాలన్నారు. ఉదయం రోగుల్ని ఏ డాక్టర్లైతే చూస్తారో టెస్ట్ ల రిపోర్టులొచ్చాక సాయంత్రం అదే డాక్టర్ చూసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఐవిఆర్ ఎస్ సర్వేలో వచ్చిన ఫిర్యాదులాధారంగా సేవల్ని మెరుగుపర్చేందుకు సూపరింటెండెంట్లు దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవలకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, పేద రోగులు సంతృప్తి చెందేలా సేవలందించే విషయంలో ఏ మాత్రం తాత్సారం ఉండకూడదని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ ఐవిఆర్ ఎస్ సర్వే ఆధారంగా సేవల్ని ఎంతమేరకు మెరుగుపర్చగలమనేది దృష్టిలో ఉంచుకుని పనిచేయాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సేవల విషయంలో సూపరింటెండెంట్లే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఇ-హెల్త్ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్నారు. రోగి ఏ ఆసుపత్రికి వెళ్లినా ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ (ఇహెచ్ ఆర్) అందుబాటులోకొస్తే సేవలు మరింత సులభతరమవుతాయన్నారు. వైద్య విద్యా సంచాలకులు (డిఎంఇ) డాక్టర్ నరసింహం వర్చువల్ గా పాల్గొన్నారు.

ధర్మవరం పట్టణంలో బిజెపి పార్టీలోకి భారీ చేరిక

ధర్మవరం రూరల్ పోతుకుంట గ్రామ సర్పంచ్ మరియు వారి అనుచరులు బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం రూరల్ మండలం పోతుకుంటకు చెందిన అంగజాల రాజశేఖర్ గారి ఆధ్వర్యంలో వారి భార్య పోతుకుంట గ్రామ సర్పంచ్ అంగజాల నాగవేణి, అనుచరులు మరియు పలువురు వైసీపీ నాయకులు బుధవారం భారతీయ జనతా పార్టీ లో చేరారు.వీరికి జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ మరియు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పార్టీలోకి ఆహ్వానిస్తూ కండువా కప్పారు.ఈ సమావేశంలో మంత్రి, నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ, సత్య కుమార్ యాదవ్‌ను ధర్మవరం శాసనసభ నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం ఈ నియోజకవర్గంలో పలు మార్పులు చోటు చేసుకున్నాయని చెప్పారు. అరాచక వాదులు, భూకబ్జాదారులు, పేద ప్రజలను భయపెట్టే వారు, సత్య కుమార్ యాదవ్ గెలిచే అవకాశం ఉండదని అనుకున్నారు. కానీ ప్రజలు ఆయనను అఖండ మెజారిటీతో గెలిపించారు. అలాగే "మంత్రిగా ఉన్న సత్య కుమార్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి, పార్టీలో చేరినందుకు వారికి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన సత్య కుమార్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసిన సందర్భంలో, కొత్తగా బీజేపీలో చేరిన నాయకులు పార్టీ కోసం తమ కృషి ఎల్లప్పుడూ వుంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి, అనంతపురం మాజీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కార్యాలయ సిబ్బంది, అంబటి సతీష్, ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, సాకే ఓబులేసు ,దోల రాజారెడ్డి, రూరల్ అధ్యక్షులు గోట్లురు చంద్ర, బిజెపి నాయకురాలు లీలావతి, బిజెపి నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్, కృష్ణాపురం షాహిన్షా అహ్మద్, అంగజల రాజు మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక, వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి:-సీఐటీయు నాయకులు పిలుపు

నంద్యాల జిల్లా డోన్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను సమగ్రంగా అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతులకు గతంలో మోడీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,వ్యవసాయ కార్మికులకు ఉపాధి 200 రోజులు పని దినాలు కల్పించి 600 రూపాయలు రోజు వారి కూలి ఇవ్వాలని,సీఐటీయు పట్టణ అధ్యక్షుడు నక్కి శ్రీకాంత్, మండల కార్యదర్శి భాస్కర్ రెడ్డి, చిన్న రహిమాన్ డిమాండ్ చేశారు బుధవారం స్థానిక బేతంచెర్ల సర్కిల్ నందు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలియజేసారు. లిఅనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయు నాయకులు నక్కి శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి, చిన్న రహిమాన్, పి.ఎన్.యం నాయకులు నాగరాజు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రధానమంత్రి చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా చేసింది వీటి వలన కార్మికులకు ఎలాంటి హక్కు లేకుండా నయా బానిసలుగా చేయాలని చూస్తుంది కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, వీటివలన కార్మికులు హక్కులను పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉంది ముఖ్యంగా యూనియన్ పెట్టుకోవాలంటే యాజమాన్ల అనుమతితో కండిషన్లతో పెట్టుకోవాల్సి ఉంటుంది యాజమానులు విచ్చేసి తీసుకోవాలి లేకుంటే అడిగే హక్కు లేదు సమ్మె చేసే హక్కు లేదు యాజమానులు కార్మికులను ఉద్యోగం నుంచి ఎప్పుడు తొలగిస్తే అప్పుడు ఏమాత్రం వర్షం చేసే హక్కు లేకుండా ఇంటికి వెళ్లాల్సిందే అనే రీతిలో ఉన్నాయని వెంటనే వీటిని రద్దు చేసుకోవాలని, బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించి సమర్థవంతంగా అమలు చేయాలని, అదేవిధంగా దేశవ్యాప్తంగా ఉన్న స్కీం వర్కర్స్ (అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం, వివోఏ) లాంటి కార్మికుల కు కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, రాజకీయ, అధికారుల వేధింపులు ఆపాలని వారు డిమాండ్ చేశారు లేని యెడల రాబోవు రోజులలో కార్మిక, కర్షక ఆగ్రహానికి గురి అవుతారు అని వారు హెచ్చరించారు లితః కార్యక్రమంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శులు నక్కి హరి,జె. అశోక్,సీఐటీయు నాయకులు రామకృష్ణ, ఆంజనేయులు, రామలింగం, విజయ్,షేక్ష వలి,బాలయ్య, వెంకటేష్, సుంకన్న, రాజేంద్ర, నాగేశ్వర్, లక్ష్మన్న, నాగరాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.

ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణం జనసేన పార్టీ కార్యాలయం నందు స్వతంత్ర టీవీ 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో, జనసేన పార్టీ నాయకులు అడ్డగిరి శ్యామ్, సరితాల భాష, సిపిఐ నాయకులు మధు,స్వతంత్ర ఛానల్ రిపోర్టర్ గోవర్ధన రెడ్డి, ప్రజా సమాచార్ తెలుగు దినపత్రిక శ్రీ సత్య సాయి జిల్లా ఇంచార్జ్ దొడ్డప్ప,బిగ్ టివి ఛానల్ రిపోర్టర్ నరసింహులు, మన వార్త తెలుగు దినపత్రిక రిపోర్టర్ రామాంజనేయులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మార్పు కోసం... మరో ఉదయం TELUGU DAILY & NEWS CHANNEL

సంపాదకీయం

పన్ను రాయితీలతో ఆర్థికాభ్యుదయమా?

పాత పార్లమెంట్ భవనంలోని రీడింగ్ రూమ్ పై భాగంలో వివిధ సంస్థానాధీశుల రాచరిక చిహ్నాలు కనపడతాయి. స్వాతంత్ర్యం రాకముందు ఈ రీడింగ్ రూమ్ సంస్థానాధీశుల ఛాంబర్‌గా ఉండేది. రాజులు పోయారు, రాచరిక చిహ్నాలు పోయాయి. స్వాతంత్ర్యం తర్వాత సామాన్యులు పార్లమెంట్‌లో ప్రవేశించడం ప్రారంభమైంది. పుచ్చలపల్లి సుందరయ్య లాంటి నేతలు సైకిల్‌పై కూడా పార్లమెంట్‌కు వచ్చేవారు. మరి ప్రస్తుత పరిస్థితులు ఎలా ఉన్నాయి? సంస్థానాధీశులకు బదులు ఇప్పుడు కోట్లకు పడగెత్తినవారు పార్లమెంట్‌లో ప్రవేశిస్తున్నారు. తెలుగుదేశం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు సైకిల్‌పై పార్లమెంట్‌కు వస్తే అది ఒక అరుదైన దృశ్యంలా కనిపిస్తోంది. అసలు సంపన్నులు కాని వారు పార్లమెంట్ సభ్యులు కావడం అరుదుగా మారింది. 18వ లోక్‌సభలో 93 శాతం మంది ఎంపీలు కోటీశ్వరులైతే, కోటీశ్వరులు కానివారు పార్లమెంట్‌కు రావడం అసాధ్యమని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ సంస్థ తెలిపింది. రూ.10 కోట్లకు పైగా ఆస్తులు సంపాదించిన ఎంపీలు 42 శాతం మంది ఉన్నారు. లోక్‌సభ పరిస్థితి ఈ విధంగా ఉంటే, రాజ్యసభలో సంపన్నులు కానివారు ప్రవేశించడం అతి కష్టంగా మారింది. మొత్తం రాజ్యసభ సభ్యుల ఆస్తుల సగటు విలువ రూ.87 కోట్లు దాటితే బీజేపీకి చెందిన 90 మంది రాజ్యసభ ఎంపీల ఆస్తుల విలువ రూ.37 కోట్లకు పైగా ఉంటుంది. పట్టణాల్లో నివసించేవారి సగటు ఆస్తుల విలువ కంటే ఎంపీల ఆస్తులు 27 రెట్లు ఎక్కువ ఉంటుందని ఒక అధ్యయనం పేర్కొంది. భారతదేశంలో సంపన్నులూ మధ్యతరగతికీ మధ్య సంపద విషయంలో వ్యత్యాసం చట్టసభల్లోనే స్పష్టంగా కనబడుతుంది. ఒకప్పుడు కేవలం రూ. 10 కోట్లతోనే దేశం మొత్తం ఎన్నికలు జరిగేవి. ఇప్పుడు వేల కోట్లు ఎన్నికల్లో ప్రవహిస్తున్నాయి. సంపన్నులకు అన్ని రకాల రాయితీలు, లక్షల కోట్ల రుణాలు, ప్యాకేజీలు, నల్లధనం పెంచుకునేందుకు అవకాశాలు కల్పిస్తున్నారు. వారు ఎన్నికలను ప్రభావితం చేసేందుకు, చట్ట సభల్లో ప్రవేశించేందుకు దోహదం చేస్తుంటే, సామాన్యులను శాంతింపచేసేందుకు రేషన్‌తో పాటు రకరకాల ఉచితాలు, పథకాలు, మహిళా సమ్మాన్ యోజన వంటి తాయిలాలు ప్రకటిస్తున్నారు. ఇదీ మన దేశ రాజకీయాల్లో పరిఢవిల్లుతున్న ప్రజాస్వామ్యం! కేవలం సైద్ధాంతిక నిర్ణయాల ద్వారా భావోద్వేగాలను రేకెత్తించి మధ్యతరగతిని ఆకట్టుకోవడం సాధ్యపడదని బీజేపీ గ్రహించినట్లు కనిపిస్తోంది. ఆర్టికల్ 370 రద్దు, పౌరసత్వ చట్టం, రామమందిర నిర్మాణం వంటివి ఎన్ని జరిగినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి అంతగా ప్రయోజనం కలగలేదు. ఏమీ ఖర్చుపెట్టకుండానే, రకరకాల పన్నుల ద్వారా వారి జేబులకు కత్తెర వేస్తూ, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ, నిత్యావసర వస్తువులు ఆకాశానికి పెరిగిపోయినా విస్మరిస్తూ ఉంటే మధ్యతరగతి ఎంతకాలం మౌనం పాటిస్తారు? మెజారిటీ జీఎస్టీ వసూళ్లు మధ్యతరగతి నుంచే లభిస్తున్నాయని ఒక అంచనా. స్కూలు ఫీజుల్లో కూడా జీఎస్టీ వసూలు చేస్తున్నారని వాపోతున్నారు. కార్పొరేట్లు చెల్లించే పన్నులకంటే వ్యక్తిగత పన్నుల వసూళ్లు దాదాపు రూ. 2లక్షల కోట్లు ఎక్కువ. వ్యక్తిగత పన్నుల వసూళ్లు 19 శాతం పెరిగితే కార్పొరేట్ పన్ను వసూళ్లు 7 శాతమే పెరిగాయి. ఇందుకు కారణం ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలే. ఉదాహరణకు 2019 సెప్టెంబర్‌లో కార్పొరేట్ పన్నును 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించారు. బ్యాంకులకు లక్షల కోట్లు ఎగ్గొట్టిన సంపన్నులను ఏమీ చేయడం లేదనే ఒక అభిప్రాయం నెలకొని ఉన్నది. కార్పొరేట్లు తాము ఆర్జించిన మొత్తాన్ని పెట్టుబడులు పెడతారని, ఉద్యోగాలు కల్పిస్తారని ప్రభుత్వం ఆశించింది కాని అది జరగలేదు సరికదా. వారు తమ ఖజానాలు నింపుకున్నారు. గత దశాబ్దంలో తీవ్రమైన ద్రవ్యోల్బణం రీత్యా మధ్యతరగతి తమ ఆదాయాలు పెరగకపోవడాన్ని గమనించారు. వచ్చిన డబ్బులన్నీ మళ్లీ ఏదో రూపేణా లాగేసుకుంటున్నట్లు వారు గమనించారు. బహుశా అన్ని విధాల నష్టపోతున్నది మధ్యతరగతి వారేనన్న అభిప్రాయం గత కొద్ది సంవత్సరాలుగా నెలకొని ఉన్నది. ఆ మధ్యతరగతిని శాంతింపచేయడం కోసమే రెండు రోజుల క్రితం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు స్పష్టమవుతోంది. పార్లమెంట్ ఉభయసభలనుద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశంలోని మధ్యతరగతి ఆకాంక్షలను నెరవేర్చినప్పుడే ఆర్థిక ప్రగతి సుసాధ్యమవుతుందని ప్రకటించారు. 'ఈ దేశ మధ్యతరగతి ప్రజలు, పేదలకు లక్ష్మీదేవి ఆశీర్వాదం లభిస్తుందని ఆశిస్తున్నాను..' అని బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజే మోదీ మీడియాతో అన్నారు. బీజేపీ పట్ల మధ్యతరగతిలో ఒక రకమైన ఉదాసీనత పెరుగుతూ వస్తోంది. ఈ విషయం గ్రహించినందువల్లే బీజేపీ తన మార్గాన్ని మార్చుకుంది. ఒకప్పుడు ఉచితాలను వ్యతిరేకించిన మోదీ రాష్ట్రాల ఎన్నికల్లో ఉచితాలను ప్రకటించడానికి అనుమతించారు. ఇప్పుడు మధ్యతరగతిని కూడా ఆకట్టుకోవడం తప్పనిసరి అని బీజేపీ గ్రహించింది. ఢిల్లీ ఎన్నికలను మాత్రమే కాదు, రాబోయే ఎన్నికలను కూడా దృష్టిలో ఉంచుకుని దేశ వ్యాప్తంగా తన ఆర్థిక విధానాలపై అభిప్రాయాన్ని మార్చేందుకు మోదీ ప్రయత్నాలు ప్రారంభించినట్లు స్పష్టమవుతోంది. 'నేను కూడా మనిషిని. తప్పులు చేయడం సహజం. నేనేమీ దేవుడిని కాదు..' అని జనవరి మొదటి వారంలో ఒక పాడ్‌కాస్ట్‌లో నరేంద్రమోదీ అనడంలో అంతరార్థం ఆయన తదుపరి చర్యల్లో కనపడుతోంది. గత పదేళ్లుగా లేని ఆదాయపన్ను మినహాయింపులను ప్రకటించడం ఇందుకు నిదర్శనం. మొత్తానికి మోదీ,

ఆసక్తి రేపుతున్న అగ్నిపరీక్ష



దేశ రాజధాని ప్రాంతం ఎన్నికల సమరానికి సిద్ధమైంది. నేడు జరగనున్న ఢిల్లీ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఉత్కంఠ ఇంత చలిలోనూ వేడి పుట్టిస్తోంది. ఆప్, బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య త్రిముఖ పోటీలో 70 స్థానాల్లోని 699 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 1.56 కోట్ల మంది ఓటర్లు తేల్చనున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ సమరమిది. సోమవారం సాయంత్రం గడువు ముగిసేవరకు హోరాహోరీగా సాగిన ప్రచారంలో పార్టీల పరస్పర నిందారోపణలు పతాక స్థాయికి చేరాయి. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, ప్రస్తుత ముఖ్యమంత్రి ఆతిశి తమ పాలన నమూనాను ఆదర్శంగా చూపితే, ఆ పాలనంతా అవినీతిమయమంటూ, అగ్రేసర కమలనాథులు మోదీ, అమిత్ షా, జేపీ నడ్డాలు శాంతి భద్రతల సమస్యను సైతం లేవనెత్తారు. గత రెండు ఢిల్లీ ఎన్నికల్లో కనీసం ఖాతా అయినా తెరవలేకపోయిన కాంగ్రెస్ పక్షాన రాహుల్, ప్రియాంకలు మిగతా రెండు పార్టీలపై విమర్శలు గుప్పించారు. అధికారిక నివాసాలకు ఆప్ ప్రజాధన దుర్వినియోగం, యమునా నది నీటి నాణ్యత, ఓటర్ల జాబితాలో అవకతవకల ఆరోపణలు పతాకశీర్షికలకు ఎక్కితే, ప్రతి పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో వాగ్దానం చేసిన ఉచిత కానుకలు ప్రజాకర్షణకు పోటీలు పడ్డాయి. నేటి ఓటింగ్, శనివారం నాటి కౌంటింగ్‌లతో కానీ రానున్న రోజులకు కానున్న ఢిల్లీ సుల్తాన్ ఎవరో తేలనుంది. ఏకోన్ముఖంగా సాగిన గడచిన 2015, 2020 నాటి ఎన్నికలకు భిన్నంగా ఈసారి ఉత్కంఠభరిత పోరాటం సాగనుంది. ముచ్చటగా మూడోసారి ఆప్ విజయం నల్లేరుపై బండి నడక కాదని కేజ్రీవాల్‌కూ తెలుసు. అయితే, ప్రస్తుతం ఎక్సైజ్ పాలసీతో అనుచిత లబ్ధి కేసులో బెయిల్‌పై ఉన్న కేజ్రీవాల్ ఇప్పటికీ కాషాయ పార్టీకి బలమైన ప్రత్యర్థే. చిత్రమేమిటంటే... ఓటర్లను కుదిపేస్తాయనుకున్న అనేక అంశాలు క్షేత్రస్థాయిలో ఏమంత ప్రభావం చూపడం లేదట. కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా పలువురు 'ఆప్' అగ్ర నేతల్ని జైలుకు పంపిన ఎక్సైజ్ కుంభకోణం కానీ, ప్రజాధన దుర్వినియోగంతో కేజ్రీవాల్ ఆర్భాటంగా 'శీష్ మహల్' కట్టుకున్నారన్న ఆరోపణలు కానీ ఓటరుల్ని పెద్దగా ఆకర్షించడం లేదని వార్త. కూటి కోసం, కూలీ కోసం దేశ రాజధానికి వచ్చి కష్టాలు పడుతున్న బడుగు వర్గాలు కాస్తంత ఊపిరి పీల్చుకొనేందుకు ఎంతో కొంత చేయడంలో ఆప్ సఫలమైంది. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఉచిత మంచినీరు, ఉచిత ఆస్పత్రి %-% వైద్యం లాంటి ప్రభుత్వ సౌకర్యాలు అన్నీ అందరికీ సక్రమంగా అందకున్నా, ఎంతో కొంత లబ్ధి చేకూరడంతో ఆ వర్గాల్లో పార్టీ కొంత బలంగా ఉందని ఓ విశ్లేషణ. అదే సమయంలో 'ఇండియా' కూటమిలోని ఆప్, కాంగ్రెస్‌లు ఢిల్లీలో పరస్పరం అస్త్రాలు సంధించుకోవడం చిత్రమైన స్థితి. 2024 హరియాణా ఎన్నికల్లో తమ మధ్య పోరు చివరకు బీజేపీకి లాభించిన చేదు నిజం నుంచి ఈ భాగస్వామ్య పక్షాలు పాఠం నేర్చుకున్నట్టు లేదు. గతంలో ఏకధాటిగా 15 ఏళ్ళు ఢిల్లీని ఏలిన కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా ఉంది. పోగొట్టుకున్న ఇమేజ్‌ను కూడగట్టుకొనేందుకు హస్తం పార్టీ తంటాలు పడుతోంది కానీ, పరిస్థితి 'అప్ప ఆరాటమే కానీ... బావ బతికే మార్గం లేదు' అన్నట్టుంది. గమ్మత్తేమిటంటే, దశాబ్దిన్నర క్రితం కాంగ్రెస్‌పై కోపంతో మార్పు కోరిన మధ్యతరగతి జనాభా సైతం ప్రస్తుతం ఆప్ ఉచిత హామీలు, అంతంత మాత్రపు అభివృద్ధితో కినిసినప్పటికీ మళ్ళీ మార్పు కావాలనీ, మళ్ళీ కాంగ్రెస్ రావాలనీ కోరుకోవట్లేదు. వెరసి, పోటీ అంతా బలమైన ఆప్‌కీ, బీజేపీకీ మధ్యనే! హరియాణాలోని బీజేపీ సర్కార్ ఢిల్లీకి వచ్చే యమునా జలాల్ని విషతుల్యం చేస్తోందన్న కేజ్రీవాల్ బాధ్యతారహిత ఆరోపణ ఎన్నికల సంఘం (ఈసీ) తాఖీదుకు దారి తీసినా, వివరణతో ఆయన దాన్ని అధిగమించారు. బీజేపీని ఆత్మరక్షణ ధోరణిలో పడేసి, ఆరోపణలకు జవాబివ్వడంలోనే ఆ పార్టీకి పుణ్యకాలం గడిచిపోయేలా చేశారు. స్థానిక ఢిల్లీ పీఠంపై ఆప్ 11 ఏళ్ళు గడపడంతో ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత సహజం. అదే సమయంలో కేంద్రంలో ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టినప్పటికీ, 27 ఏళ్ళుగా ఢిల్లీ అసెంబ్లీపై జెండా ఎగరేయలేకపోయిన బీజేపీ ఈసారి చరిత్ర తిరగరాయాలని బలంగా సంకల్పించింది. దిగువ శ్రేణి జనం ఆప్‌కు అండగా నిలబడితే, ఆదాయపు నిచ్చెనలో పైకి పోయినకొద్దీ అవకాశాలను అందుకుంటున్న ప్రజానీకం మాత్రం మోదీ మార్కు బీజేపీ అభివృద్ధి మాటల వైపు మొగ్గుతున్నారు. ఈ సంకుల సమరంలో బీజేపీ సైతం ఓటర్ల కోసం ఉచితాల బాట తొక్కక తప్పలేదు. పనిలోపనిగా ఇంతకాలంగా భారం మోస్తున్న మధ్య తరగతి వర్గానికి తాజా కేంద్ర బడ్జెట్‌లో ఆదాయపు పన్ను నుంచి భారీ ఊరట అందించింది. ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర బడ్జెట్‌లో ఢిల్లీకి ప్రత్యేకించే ఏదీ చేయరాదంటూ నెల క్రితం కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) హూంకరించినా, జరిగింది వేరు. పన్ను మినహాయింపు 'ఢిల్లీకి మోదీ సర్కార్ కానుక' అంటూ పత్రికల్లో మొదటి పేజీలో బీజేపీ భారీ ప్రకటనలు గుప్పించినా ఈసీ కిమ్మనలేదు. గత పదేళ్ళలో అధికారాలతో బలోపేతుడైన ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కానీ, ఓటర్ల జాబితాల్లో గోల్‌మాల్ ఆరోపణలు సహా అనేక అంశాల్లో ఇప్పుడు ఈసీ కానీ నిష్పక్షపాతంగా ఉన్నట్టు నమ్మించలేకపోయారు. ఈ నెలలోనే రిటైర్ కానున్న సీఈసీపై ఆప్ ఆరోపణల నేపథ్యంలో ఈసీ వివరణనిచ్చుకోవాల్సి వచ్చిన దుఃస్థితి. ఆరోపణలు, అనుమానాల నేపథ్యంలో 'ఢిల్లీలో కేజ్రీవాల్... కేంద్రంలో మోదీ' అన్న మాట మారిపోయే అవకాశమూ లేక పోలేదు. అందువల్లే, ఈసారి ఢిల్లీ ఎన్నికలు ఆప్‌కు అగ్నిపరీక్షయ్యాయి. ఈ ఏటి బిహార్ ఎన్నికలపై, వచ్చే ఏటి బెంగాల్ ఎన్నికలపైనా ఈ ఫలితాల ప్రభావం తథ్యం గనక ఆసక్తి రేపుతున్నాయి.

అగ్రరాజ్యపు వాణిజ్య యుద్ధం

అగ్రరాజ్యం కొత్త యుద్ధానికి తెర తీసింది. అయితే, ఇది ఆయుధాలతో కూడిన యుద్ధం కాదు... ఆర్థికపరమైన యుద్ధం. అధ్యక్షుడు ట్రంప్ తన అత్యవసర అధికారాలను ఉపయోగిస్తూ... కెనడా, మెక్సికోల నుంచి దిగుమతులపై 25 శాతం మేర, అలాగే చైనా నుంచి దిగుమతులపై ఇప్పటికే ఉన్న భారానికి అదనంగా మరో 10 శాతం మేర సుంకాలు విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. కెనడా నుంచి దిగుమతి చేసుకొనే చమురు, సహజ వాయువుపై మాత్రం 10 శాతం వడ్డింపుతో సరి పెట్టారు. ఇది అమెరికాకూ, దాని అతి పెద్ద వాణిజ్య భాగస్వామ్య దేశాలు మూడింటికీ మధ్య వాణిజ్య యుద్ధాల శకానికి శ్రీకారం చుట్టింది. చైనాను పక్కనబెట్టినా, సాక్షాత్తూ పొరుగుదేశాలపైనే ట్రంప్ ఇలా ఆర్థికంగా కత్తి దూయడం విడ్డూరమే. అదేమంటే... పెరుగుతున్న నేరాలనూ, డ్రగ్స్ సరఫరానూ అడ్డుకోవడానికే ఈ చర్య అంటూ సమర్థించుకోవడం మరీ విచిత్రం. ఈ సంచలనాత్మక చర్యకు ప్రతిచర్యగా మెక్సికో సైతం ఎదురు సుంకాలు వేయగా, త్వరలో జాతీయ ఎన్నికలున్న కెనడా కూడా అమెరికాకు దీటుగా 25 శాతం సుంకాల వడ్డింపుతో ఎదురుదాడికి దిగింది. అమెరికా తప్పుడు విధానాలపై ప్రపంచ వాణిజ్య సంస్థలో కేసు వేయనున్నట్టు చైనా ప్రకటించింది. కడపటి వార్తలు అందుతున్న సమయానికి అమెరికా మెక్సికోల మధ్య మాత్రం సయోధ్య కుదురుతోందనీ, ఆ దేశంపై సుంకాలను అమెరికా నెల రోజులు వాయిదా వేసిందనీ సమాచారం. ఆ మాట ఏమైనా, విశ్వవేదికపై ట్రంప్ ఆరంభించిన వాణిజ్య పోరు రసకందాయంలో పడింది. ఇప్పటికే పరాయి దేశాలకు 36 లక్షల కోట్ల డాలర్ల మేర అప్పులున్న అగ్రరాజ్యం వాటి నుంచి బయటపడేందుకు సుంకాలు పెంచినట్టనిపిస్తున్నా, ఇది ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు స్వయంకృత గాయమే. పెరిగిన సుంకాలతో అమెరికాకు సరఫరా తగ్గి, సరుకుల ధరలు పెరిగి, సామాన్యులపై భారం పడుతుంది. ఈ సుంకాల వల్ల ఈ ఏడాది అమెరికాలో ద్రవ్యోల్బణం ఇప్పు డున్న 2.9 శాతం నుంచి మరో అర శాతం దాకా పెరుగుతుందట. ఇక, స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) 1.5 శాతం మేర పడిపోతుందని విశ్లేషణ. సగటు అమెరికన్ కుటుంబంపై ఏటా వెయ్యి నుంచి 1200 డాలర్ల మేర భారం పడుతుందని లెక్క. మొత్తం మీద అక్రమ వలసలు, ఫెంటానిల్ తరహా మందుల లాంటి ప్రధాన సమస్యలపై ట్రంప్ దృష్టి పెట్టడం బానే ఉన్నా, దిగుమతి సుంకాలు పెంచడమనే తప్పుడు విధానం వల్ల అమెరికన్లకే నష్టమనే భావన ఉంది. సరుకుల ధరలు తగ్గిస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన ట్రంప్ తీరా అందుకు వ్యతిరిక్తంగా వ్యవహరిస్తున్నా రని ప్రతిపక్ష డెమోక్రాట్లు ధ్వజమెత్తుతున్నారు. గత ట్రంప్ హయాంలోని చైనాతో వాణిజ్య యుద్ధాన్నే తమ పాలనలో కొనసాగించిన డెమోక్రాట్లు ఇప్పుడు భిన్న వైఖరి తీసుకుంటారేమో చూడాలి.ప్రధాన ఆర్థిక వ్యవస్థలపై ఇంతగా సుంకాల విధింపు ఆలోచనను దశాబ్దం క్రితం చేస్తే దాన్ని వెర్రిమొర్రి ఆలోచనగా చూసేవారు. కానీ, ప్రపంచంలోని అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఆ పనే చేసింది. మెక్సికో, కెనడా, చైనాలతో ఇది ఆగుతుందా, లేక రానున్న రోజుల్లో యూరోపియన్ యూనియన్, భారత్ సహా ఇతర దేశాలపైనా ట్రంప్ ఈ అస్త్రం ప్రయోగిస్తారేమో చూడాలి. నిజానికి, వలసలను ఆపి, అధిక దిగుమతులకు ముకుతాడు వేయాలంటే, తగినంత సమయం వెచ్చించి, విధానపరమైన అంశాలపై లోతుగా దృష్టి పెట్టాలి. వలసజీవుల్ని పెద్దయెత్తున వెనక్కి పంపడంతో అమెరికాలో చౌకగా దొరికే శ్రామికులు తగ్గి, వేతనాలు పెరిగి, ద్రవ్యోల్బణం హెచ్చుతుంది. కానీ, ఎవరు చెప్పినా ఒక పట్టాన వినే ఘటం కాని ట్రంప్ సమస్త వాణిజ్య, ఆర్థికేతర సమస్యలకూ ఈ సుంకాల విధింపే సర్వరోగ నివారిణి అని భావిస్తున్నారు. చమురు మొదలు సరుకుల దాకా ఏవీ పొరుగుదేశాల నుంచి అమెరికాకు అక్కర్లేదని హూంకరిస్తున్నారు కానీ, దిగుమతులేవీ చేసుకోకుండా, సమస్తం స్వదేశంలోనే సిద్ధం చేసుకొని, ఎవరితోనూ ఏ వాణిజ్య సంబంధాలూ అవసరం లేని బంధిత ఆర్థిక వ్యవస్థగా అమెరికాను తీర్చిదిద్దడం సాధ్యమేనా? దేశాల ద్వారాలన్నీ తెరుచుకొని, ప్రపంచమొక కుగ్రామంగా మారిన వర్తమాన కాలంలో ఈ రకమైన విధానంతో మనగలగడం అగ్రరాజ్యానికైనా సరే కుదురుతుందా? ట్రంప్ తాజా చర్యతో ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి, గందరగోళం నెలకొన్నాయి. ప్రపంచమంతటా దీని ప్రకంపనలూ తప్పవు. భారత్ అనేక విడిభాగాల కోసం దిగుమతులపై ఆధారపడినందున మన వస్తూత్పత్తి రంగం పైన, అలాగే డాలర్ బలపడి, విదేశీ మదుపరులు విక్రయాల్ని కొనసాగించడంతో మార్కెట్ పైన ప్రభావం కనిపించనుంది. అలాగే, అమెరికా భారీ సుంకాల బారిన పడ్డ ఆర్థిక వ్యవస్థలు ఇక తమ వస్తువుల్ని ఇతర దేశాల్లో కుమ్మరించాలి గనక భారత పరిశ్రమలకు బెత్తం చూపే ప్రమాదం ఉంది. కాబట్టి, ఇప్పటికైతే సుంకాల విధింపు జాబితాలో మన పేరు లేకున్నా భారత్ తగిన జాగరూకతతో వ్యవహరించాలి. ఈ నెలలోనే అమెరికాలో పర్యటించ నున్న భారత ప్రధాని ఇరుదేశాల బలమైన బంధాన్ని మనకు సానుకూలంగా మలుచుకోవాలి. అయితే, ఒకటి మాత్రం నిజం. కోర్టులు బరిలోకి దిగి, ఇవన్నీ రాజ్యాంగ విరుద్ధమని తీర్మానిస్తే తప్ప... ప్రజాభిమతంతో గద్దెనెక్కిన ట్రంప్ ఆలోచనలకూ, అనుసరించే విధానాలకూ అడ్డులేదు. కనుక ట్రంప్ మార్కు వ్యవహారశైలికి ఇవాళ్టికి ఇవాళ బ్రేకులు పడవు. అదేసమయంలో దిగుమతి సుంకాల వల్ల అమెరికా సంపద్వంతమై, బలోపేతమవుతుందన్న ఆయన ఆలోచన

నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిశాయి. బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలైన బీఎస్ఈ సెన్సెక్స్ ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 అస్థిరమైన సెషన్‌ను ప్రతికూలంగా ముగించాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 312.53 పాయింట్లు లేదా 0.40 శాతం తగ్గి 78,271.28 వద్ద స్థిరపడింది. ఈరోజు ఇండెక్స్ 78,735.41 - 78,226.26 పరిధిలో ట్రేడైంది. సెన్సెక్స్‌ను ప్రతిబింబిస్తూ నిఫ్టీ 50 కూడా 42.95 పాయింట్లు లేదా 0.18 శాతం నష్టపోయి 23,696.30 వద్ద ముగిసింది. ఈ సూచీ ఈరోజు గరిష్ట స్థాయి 23,807.30ని నమోదు చేయగా, కనిష్ట స్థాయి 23,680.45గా ఉంది. నిఫ్టీ 50 లోని 25 షేర్లు నష్టాల్లో ముగిశాయి. వీటిలో ఏషియన్ పెయింట్స్, టైటాన్ కంపెనీ, నెస్లే ఇండియా, బ్రిటానియా ఇండస్ట్రీస్, టాటా కన్స్యూమర్ టాప్ లూజర్స్‌గా ఉన్నాయి. వీటి నష్టాలు 3.40 శాతం వరకు నమోదయ్యాయి. మరోవైపు ఓఎన్‌జీసీ, హిందాల్కో, అపోలో హాస్పిటల్స్, బీపీసీఎల్ టాప్ గెయినర్స్‌గా 2.90 శాతం వరకు లాభాలను అందుకున్నాయి. ఇక విస్తృత మార్కెట్లు బెంచ్‌మార్క్‌లను అధిగమించాయి. స్మాల్-క్యాప్ షేర్లు ముందంజలో ఉన్నాయి. నిఫ్టీ స్మాల్‌క్యాప్100 ఇండెక్స్ 1.85 శాతం లాభపడింది. నిఫ్టీ మిడ్‌క్యాప్100 ఇండెక్స్ 0.68 శాతం లాభాలతో స్థిరపడింది. ఎన్ఎస్ఈలో రంగాల సూచీల్లో నిఫ్టీ ఎఫ్ఎంసీజీ, రియాల్టీ, ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్ ఇండెక్స్‌లు 1.75 శాతం వరకు నష్టపోయాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్, మెటల్, ఓఎంసీలు, మీడియా ఇండెక్స్‌లు ఒక్కొక్కటి 1 శాతానికి పైగా లాభపడ్డాయి. అమెరికా సుంకాల విషయంలో మెక్సికో, కెనడాకు తాత్కాలిక ఊరట లభించడంతో అంతర్జాతీయ మార్కెట్లలోనూ సానుకూల సంకేతాలు నెలకొన్నాయి. రిజర్వ్ బ్యాంక్ శుక్రవారం(ఫిబ్రవరి7న) విధాన నిర్ణయాలను ప్రకటించనుంది. చాన్నాళ్ల తర్వాత ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. గత 11 సమావేశాలలో వడ్డీ రేట్లకు కీలకమైన రెపోను 6.5 శాతం వద్దే యథాతథంగా కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఆర్థిక సంవత్సరంలో 4 శాతానికి పరిమితం కానున్న అంచనాల నేపథ్యంలో ఈసారి ఆర్‌బీఐ రెపో రేటును పావు శాతం తగ్గించవచ్చని ఆర్థికవేత్తలు భావిస్తున్నారు.

జోరుగా సాగుతున్న అక్రమ
నిర్మాణం పట్టించుకోని అధికారులు

తెలంగాణ బ్యూరో : మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప సమీపములో అనుమతులు లేని అక్రమ నిర్మాణం. ఇంతవరకు ఈ అక్రమ నిర్మాణంపై నోటీసు జారీ చేయని సంబంధిత మున్సిపల్ అధికారులు, నోటీసు సంగతి అటు ఉంచితే ఇంతవరకు అటువైపు కన్నెత్తి చూడని సంబంధిత సిబ్బంది. మున్సిపల్ ఇచ్చిన పర్మిషన్లను ఉల్లంఘిస్తూ బిల్డింగ్ యజమానులు తమకు నచ్చినట్టు ఇంటి నిర్మాణం చేపడుతున్న మున్సిపల్ అధికారులకు దీనిపై సమాచారం లేకపోవడం అనుమానాలు కలిగిస్తుంది. ఒక పేదవాడు చిన్నపాటి నిర్మాణం చేపడితే ఏదో ఒక పర్మిషన్ పేరుతో క్షణాలలో నేలమట్టం చేసే మున్సిపల్ అధికారులకు ఈ అక్రమ కట్టడాలు కనబడడం లేదా అని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. మున్సిపల్ కి రావాల్సిన ఆదాయాన్ని కొంతమంది అధికారులు గండి కొడుతూ తమ జేబుల్లోకి జేబుల్లోకి మళ్లిస్తున్నారు అని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇకనైనా ఈ అక్రమ కట్టడంపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు అన్నారు....

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టే బడ్జెట్
సంపన్నులకు అనుకూలమని కార్పొరేట్లకు అనుకూలమైనవి

: పాచిపెంట మన్యం జిల్లా.. పాచిపెంట మండల కేంద్రంలో సిఐటియు, మరియు గిరిజన సంఘం, మహిళా సంఘం ఆధ్వర్యంలో బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు, గిరిజన సంఘం నాయకులు కొర్ర శ్రీనివాసరావు, ఐద్వా నుండి సుందరమ్మ, ఆధ్వర్యంలో జరిగింది .ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ ఈ బడ్జెట్ ఆకలి చావులను పెంచే బడ్జెట్ అని, నిరుద్యోగాన్ని పెంచే బడ్జెట్అని, కొనుగోలు శక్తిని తగ్గించే బడ్జెట్ అని, అసమానతలు పెంచే బడ్జెట్ అని, వలసలను పెంచే బడ్జెట్ అని, కార్పొరేట్లకు అనుకూల బడ్జెట్ తీసుకువచ్చారా తప్ప, మధ్యతరగతి ప్రజలకి ఉపయోగపడని బడ్జెట్, ఈ బడ్జెట్ ప్రజలంతా రాజకీయాలకతీతంగా ఎండగట్టాలని అన్నారు. ఉపాధి హామీ చట్టానికి కనీసం రెండు లక్షల యాభై వేలు కోట్లు ఇవ్వాలి. అలా అయితే కొంత వలసలు నివారణ చర్యలు చేపట్టవచ్చు. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్వీ చేయడంలో భాగమే బడ్జెట్ కేటాయింపులు తగ్గించారని కేవలం 86 వేల కోట్లే కేటాయించడం వలన ఎటువంటి ప్రయోజనం ఉండదని అన్నారు. పేదరాకాన్ని నిర్మూలించే ఆహార భద్రతకు ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు . విభజన హామీ అమలు చేయలేదని ఆంధ్ర రాష్ట్రం జరిగిన అన్యాయం గురించి ప్రస్తావ-నలేదని, విశాఖ ఉక్కు కాపాడి ఉక్కు ఘనులు కేటాయిస్తాం అటువంటి ఆలోచన కూడా చేయలేదని, మూసి ఉన్న పరిశ్రమలు తెరిపించిలనీ ఆలోచన లేదని, నిరుద్యోగాన్ని అరికడతామని ఆలోచన లేకపోవడం దుర్మార్గమని అన్నారు. కార్పొరేట్లకు, అంబానీ, ఆధానీలకు అనుకూలమైన బడ్జెట్ అని. దీన్ని ప్రజలంతా తీవ్రంగా ఖండించాలని అన్నారు. కండగలవాడు అన్న గురజాడ స్ఫూర్తితో మన దేశం ఉండాలని అన్నారు. అలా జరగాలంటే ఉపాధి హామీకి బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకై కృషి చేయాలని కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఎండగడుతూ ప్రజలకు అండగా నిలబడాలని లేదంటే భవిష్యత్ పోరాటాలకు కూటమి ప్రభుత్వం బాధ్యత పడాల్సి వస్తుందని కూటమి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

నీలం వలస నాందేడు వలస లో పాలం పిలుస్తోంది

: పాచిపెంట మన్యం జిల్లా.. రైతులు పంట మార్పిడి చేయాలని తక్కువ నీటితో పండి అధిక ఆదాయాన్ని ఇచ్చే పంటలను గిరిజన ప్రాంతాలలో పండించుకోవాలని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. నీలం వలస నాందేడు వలస లో పొలం పిలుస్తుంది. లో భాగంగా మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో నిమ్మగడ్డి సాగుతో అధిక లాభాలు పొందవచ్చని 100 ఎకరాల నిమ్మగడ్డి క్లస్టర్ ఏర్పాటు అయినట్లయితే జిల్లా కలెక్టర్ వారు నిమ్మ గడ్డి నుండి నూనెను తీసే బాయిలర్ ను ఉచితంగా రైతులకు అందిస్తారని ఒకసారి వేసినట్లయితే పది సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా నీలం వలస లో 20 ఎకరాలు రాయి గుడ్డి వలస లో 50 ఎకరాలు నిమ్మగడ్డి సాగుకు రైతులు ముందుకు వచ్చిన విషయాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ద్వారా కలెక్టర్ గారికి తెలియపరచడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా వర్షాధార భూములలో 5 లేదా 10 సెంట్లలో ఫారం పాండ్ ను ఏర్పాటు చేసుకుంటే అత్యవసర సమయాలలో చిన్న ఆయిల్ ఇంజిన్ ల ద్వారా ఒకటి రెండు తడులు ఇవ్వడం ద్వారా అధిక దిగుబడి నీ పొందవచ్చు అని రైతులు ఈ విషయంపై పూర్తిగా దృష్టి సారించాలని ఉపాధి హామీ పథకం ద్వారా ఫారం పాండ్ లు తవ్వుకో వచ్చిన తెలిపారు. ఫారం పాండ్ గట్లపై కూరగాయలు పెంపకం చేపట్టడం ద్వారా అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చు అని తెలిపారు. చెక్ డాం పరిశీలన : ఈ సందర్భంగా రైతులు తమ పంటలకు నీటి సదుపాయం కలుగజేయాలని చెక్ డాం మరమ్మతులు పూర్తి చేస్తే సుమారు ఖరీఫ్ మరియు రబీలో 100 ఎకరాలు పంటకు నీరు అందుతుందని తెలిపారు. అనంతరం ఉపాధి హామీ ఎపిఓ బి సత్యనారాయణ తో కలిసి చెక్ డ్యామ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయం సహాయకులు సాయి గణేష్, అనిల్ కుమార్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అప్పారావు, మరియు రైతులు పాల్గొన్నారు.

గిరిజనులకు అందని ద్రాక్షగా
మిగిలిన ఉపాధి హామీ పథకం



పాచిపెంట మన్యం జిల్లా.. పాచిపెంట మండలం కేరింగి పంచాయతీ పరిధిలోగల ఎనిమిది గ్రామాల లో గల గిరిజనులు సుమారు 150 మంది గిరిజనులు ఉపాధి హామీ జాబ్ కార్డు నిమిత్తము ఎన్నిసార్లు దరఖాస్తు చేసిన అధికారులు గాని, ఫీల్డ్ అసిస్టెంట్ గాని స్పందించలేదని తెలియ చేశారు. జాబ్ కార్డులు కోసం ఆఫీసుల చుట్టూ, అధికారులు చుట్టూ గత రెండు సంవత్సరాల నుంచి తిరిగి కాల్లు అరిగిపోయాయని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ సోము నచ్చయ్య మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ సేబి నచ్చయ్య ఎన్నిసార్లు దరఖాస్తులు ఇచ్చిన వట్టించుకోవడంలేదని తెలియజేశారు. అందుచేత స్వయంగా కలెక్టర్ గారికి దరఖాస్తు చేసుకున్నామని తెలియజేశారు. ఇప్పటికైనా మా గిరిజనులకి ఉపాధి హామీ పని కల్పించాలని కోరారు. గత రెండు సంవత్సరాలుగా వలసలు వెళ్లిన గిరిజనులు అనారోగ్య బారిన పడి అక్కడ చనిపోవడం కూడా జరిగిందని, అప్పటినుంచి ప్రజలు వలసలు వెళ్లడం మానేసి ఆకలితో బ్రతకవలసి వస్తుందని, ప్రభుత్వం వారు ఇప్పటికైనా స్పందించి వాళ్ళకి ఉపాధి హామీ జాబ్ కార్డులు ఇచ్చి ఆదుకుంటారని సర్పంచ్ సోము నచ్చయ్య కోరారు. దీనిపై సమగ్ర విచారణ చేసి మా గిరిజనులకు జాబ్ కార్డులు, మరియు ఉపాధి హామీ పని కల్పించి, ఆకలి దప్పికల నుంచి కాపాడుతారని కోరుతున్నాను. ఇప్పటికైనా ఉపాధి హామీ జిల్లా అధికారి, మండల అధికారులు దీనిపై వెంటనే చర్యలు తీసుకుంటారని కోరుతున్నాను.

స్కూల్ పిల్లలు ఇబ్బందులు పట్టవా

:సాలూరు మన్యం జిల్లా.. సాలూరు మున్సిపాలిటీ ఆర్సిఎం స్కూలు ముందు ఉన్న గుంతల వల్ల పిల్లలతో పాటు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకోని అధికారులు. స్కూలులో సుమారు 400 మంది పిల్లలు చదువుతున్నప్పటికీ గేట్లు ముందు గుంతలు లో నీరు చేరి పిల్లలు ఇబ్బంది పడుతున్న ఎవరో స్పందించడం లేదని పిల్లలు తల్లిదండ్రులు వాపోతున్నారు. అలాగే బైక్లు, ఆటోలు యాక్సిడెంట్లకి గురవుతున్నాయని ప్రజలు తెలియజేస్తున్నారు. ఈ యొక్క సమస్యపై మున్సిపల్ కమిషనర్ సమగ్ర విచారణ చేసి సమస్యను వెంటనే పరిష్కరిస్తారని కోరుతున్న ప్రజలు.

రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేయాలి
జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్

: విజయనగరం,(ప్రజాస్వామ్యం న్యూస్,) ఫిబ్రవరి 05: స్థానిక కేఎల్ పురం లో ఉన్న రామలక్ష్మణ ట్రెడర్స్ రైస్ మిల్లును జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లులోని ధాన్యం నిల్వలను రికార్డులను పరిశీలించారు. విద్యుత్ మీటర్, విద్యుత్ బిల్లులను తనిఖీ చేశారు. మిల్లింగ్ పై ఆరా తీశారు. బియ్యాన్ని శాంపిల్స్ తీసి, పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. పెండింగ్ ట్రక్ షీట్లు, గోనె సంచులపై ఆరా తీశారు. అనంతరం సమీపంలోని భారత ఆహార సంస్థ గోదాములను జెసి పరిశీలించారు. ఒక్కో గోదాములో ఉన్న బియ్యం నిల్వలపై ఆరా తీశారు. తూకం పై ప్రశ్నించారు. తగిన జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. విస్తృతంగా తనిఖీలు క్షేత్ర స్థాయిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని ఈ సందర్భంగా అన్ని స్థాయిల్లోని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు రైస్ మిల్లులు, చౌక ధరల దుకాణాలు, గోదాములు, ఎమ్మెఎల్ఎస్ పాయింట్లు, గ్యాస్ కంపెనీలు, ఎండియు వాహనాలను షెడ్యూల్ ప్రకారం తనిఖీచేయాలని జేసి సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా, ఎస్వోపి ప్రకారం తనిఖీలను నిర్వహించి, నివేదికలు పంపించాలని సూచించారు. అవకతవకలు జరిగితే కేసులు నమోదు చేస్తామని జెసి హెచ్చరించారు. ఈ పర్యటనలో సివిల్ సప్లైస్ డీఎం మీనా కుమారి, సీఎస్ డిటి రామారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని
పరిశీలించిన డిప్యూటీ డీఈవో

గజపతినగరం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా అమలు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని బొబ్బిలి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కే .మోహన్ రావు బుధవారం పరిశీలించారు. సరిగ్గా భోజన సమయంలో వచ్చిన ఆయన వంటకాలను రుచి చూశారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నది, లేనిది, అలాగే భోజనం రుచికరంగా ఉంటుందా,? లేదా? అన్న విషయాలను కళాశాల విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నుంచి సంతృప్తికరమైన సమాధానం రావడంతో ఆయన తృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

వక్ఫ్ స్థలాల పరిరక్షణకు చర్యలు
పదిరోజుల్లో సర్వే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు

విజయనగరం, : జిల్లాలోని వక్ఫ్ స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. జిల్లా స్థాయి వక్ఫ్ పరిరక్షణ కమిటీ సమావేశం కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం నిర్వహించారు. వక్ఫ్ స్థలాల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, వక్ఫ్ స్థలాలు అన్యాక్రాంతం అవ్వకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 99 వక్ఫ్ స్థలాలను గుర్తించడం జరిగిందని, వీటిలో 32 స్థలాలను ఇప్పటికే నోటిఫై చేయడం జరిగిందని చెప్పారు. మొత్తం అన్ని స్థలాల వివరాలను రెండు రోజుల్లో సంబంధిత ఆర్‌డిఓలు, మున్సిపల్ కమిషనర్లకు అందజేయాలని వక్ఫ్, మైనారిటీ శాఖాధికారులకు సూచించారు. వివరాలు ఇచ్చిన పది రోజుల్లోగా వక్ఫ్ స్థలాలన్నిటినీ సర్వే చేసి, సరిహద్దులు నిర్ణయించాలని ఆర్‌డిఓలను, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సరిహద్దులను నిర్ణయించడమే కాకుండా, సంబంధిత స్థలాల పటాలను కూడా తయారుచేసి ఇవ్వాలని చెప్పారు. ఇప్పటికే ఆక్రమణకు గురైన స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకోవలసి ఉంటుందని, దీనిపై ఈనెల 25న సమావేశం నిర్వహించి చర్చించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, ఏఎస్‌పి సౌమ్యలత, డిపిఓ టి.వెంకటేశ్వర్రావు, ఎస్‌డిసి జోసెఫ్, జిల్లా రిజిస్ట్రార్ కుమారి, సర్వేశాఖ ఎడి రమణమూర్తి, ఆర్‌డిఓ డి.కీర్తి, మున్సిపల్ కమిషనర్లు పి.నల్లనయ్య, జె.రామప్పలనాయుడు, రామలక్ష్మి, అప్పలరాజు, జిల్లా మైనారిటీ అధికారి ఆర్ ఎస్ జాన్, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ షాహి షేక్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పేరిట గద్దలకు

పేరు పేదలది.. దండుకున్నదేమో పెద్దలు. నాడు జగన్ ప్రభుత్వంలో అసైన్డ్ భూముల వ్యవహారంలో జరిగింది ఇదే. 20 ఏళ్ల కాలపరిమితి దాటిన అసైన్డ్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి శాశ్వత హక్కులు కల్పిస్తామంటూ జీఓ 596 జారీ చేశారు. దీన్ని అడ్డం పెట్టుకొని 20 ఏళ్ల కాలపరిమితి దాటని భూములకు కూడా హక్కులు కల్పించారు. నాడు 4.72 లక్షల ఎకరాలను నిబంధనలకు విరుద్ధంగా నిషే?ధిత జాబితా నుంచి తొలగించి హక్కులు కల్పించినట్టు కూటమి ప్రభుత్వం గుర్తించింది. అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేసి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించింది. అక్రమాలకు బాధ్యులైన అధికారులపైనా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. జగన్ ప్రభుత్వంలో అసైన్డ్ భూముల అక్రమాల లెక్క తేలింది. పేదల భూములను పెద్దలు అడ్డగోలుగా కొట్టేశారు. వందలు, వేలు కాదు.. ఏకంగా 4.72 లక్షల ఎకరాలను నిబంధనలకు విరుద్ధంగా జీఓ 596ను ఉల్లంఘించి మరీ నిషే?ధిత జాబితా నుంచి తొలగించి హక్కులు కల్పించారు. రెవెన్యూ శాఖ ఈ మేరకు నిగ్గు తేల్చింది. అందులోనూ ఎన్నికల ముందు.. రోజుల వ్యవధిలోనే 25,284 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ జరగ్గా, ఇందులో 7,827 ఎకరాలు అడ్డగోలుగా చేశారని గుర్తించింది. ఈ అక్రమాలకు పాల్పడినవారిపై ఆంధ్రప్రదేశ్ అసైన్‌మెంట్ చట్టం-1977లోని సెక్షన్ 4 ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. చేజారిపోయిన

నాడు ఎన్నో అక్రమాలు

జగన్ ప్రభుత్వంలో జరిగిన భూ అక్రమాలపై కూటమి ప్రభుత్వం విచారణ చేసిన సంగతి తెలిసిందే. డిప్యూటీ కలెక్టర్ల నేతృత్వంలో అధికారుల కమిటీ 15 లక్షల ఎకరాల భూముల రికార్డులను పునఃపరిశీలన చేసింది. 13,59,805 ఎకరాల అసైన్డ్ భూమిని ఫ్రీ హోల్డ్ చేశారని కమిటీ గుర్తించింది. ఇందులో 4.72 లక్షల ఎకరాలను జీఓ 596ను ఉల్లంఘించి నిషేధిత జాబితా 22(ఏ) నుంచి బయటకు తీశారని లెక్కతేల్చారు. నివేదికల ఆధారంగా అక్రమార్కులపై చర్యలు తీసుకునేందుకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని గత కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు ఆదేశించారు. అయితే సమావేశం ముగిసి రెండు నెలలు దాటినా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయలేదు. భూ అక్రమాలపై శాఖాపరమైన చర్యలు లేవు. దీంతో అక్రమార్కులు మరింతగా రెచ్చిపోతున్నారు. దీనిపై 'టాస్క్ లేదు.. ఫోర్స్ లేదు' శీర్షికన సోమవారం 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించగా దానిపై ప్రభుత్వం స్పందించింది. భూముల అక్రమాలపై విచారణ నివేదికల ఆధారంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ క్రమంలో సీసీఎల్ఏ సర్క్యులర్ జారీచేశారు. దానిలోని కీలకాంశాలు...

అడ్డగోలుగా హక్కులు

జగన్ ప్రభుత్వంలో అసైన్డ్ భూములకు శాశ్వత హక్కులు కల్పించే పేరిట జీఓ 596 జారీ చేశారు. దీన్ని అడ్డం పెట్టుకొని 20 ఏళ్ల కాలపరిమితి దాటని భూములను కూడా నిషేధిత జాబితా నుంచి బయటపడేసి హక్కులు కల్పించారు. ఈ ఉదంతాలపై కూటమి ప్రభుత్వం విచారణ జరిపించింది. డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్, మండల సర్వేయర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లతో కూడిన కమిటీలను ఏర్పాటు చేయించి ఫ్రీహోల్డ్ చేసిన రికార్డులను పునఃపరిశీలన చేయించింది. 13,59,805 ఎకరాలను ఫ్రీహోల్డ్ చేసినట్లు సీసీఎల్ఏ సర్క్యులర్‌లో పేర్కొన్నారు. జీఓ 596ను ఉల్లంఘించి 4,72,423 ఎకరాలను నిషేధిత జాబితా నుంచి బయటకు తీశారని వెల్లడించారు.

రాష్ట్రమంతా ఒకే రైల్వే జోన్

విశాఖపట్నం, విజయవాడ, గుంతకల్లు, : ఆంధ్రప్రదేశ్ పరిధిలోని రైల్వే వ్యవస్థలో కీలక మార్పులకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రాన్నంతా కలుపుతూ కొత్తగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖ కేంద్రంగా జోన్ కార్యాలయం పని చేస్తుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. అనేక తర్జనభర్జనలు, చర్చలు, ఒత్తిళ్ల అనంతరం కొత్త జోన్‌ను ఏపీ కోసం ఏర్పాటుచేయాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంతో ఇప్పటికే ఏపీ పరిధిలో పనిచేస్తున్న డివిజన్లు కోతలకు, కుదింపులకు, మార్పులకు గురికానున్నాయి. దేశంలోనే అత్యధిక ఆదాయం తెచ్చిపెడుతున్న వాల్తేరు డివిజన్‌ను రద్దు చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించిన కేంద్రంపై కూటమి ఎంపీల ఒత్తిడి ఫలించింది. ఈ డివిజన్‌ను ఇకపై విశాఖపట్నం డివిజన్‌గా అందుబాటులోకి తీసుకురావాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. దీనిపై నిజానికి గత నెల 10నే కేంద్రం నిర్ణయం తీసుకోగా, తాజాగా ఆ వివరాలు బయటకు వచ్చాయి. ప్రస్తుతం రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర ప్రాంతం భువనేశ్వర్ కేంద్రంగా నడుస్తున్న తూర్పు కోస్తా జోన్‌లోను, రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలన్నీ సికింద్రాబాద్ కేంద్రంగా నడుస్తున్న దక్షిణమధ్య రైల్వే జోన్‌లోను ఉన్నాయి. ఇప్పుడు ఈ రెండింటిలోని ప్రాంతాలను కలిపి విశాఖ కేంద్రంగా 'దక్షిణ కోస్తా జోన్' ఏర్పాటుచేశారు. ఇందులో విశాఖపట్నం, (పాత వాల్తేరు డివిజన్‌లో కొంత భాగం), విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్లు ఉంటాయి. ఈ నేపథ్యంలో గుంతకల్లు డివిజన్‌కు కొంత కోత పడింది. ఇకపై రాష్ట్రంలో రైల్వేకు సంబంధించి ఎటువంటి అవసరాలు ఉన్నా సికింద్రాబాద్, భువనేశ్వర్‌లకు వెళ్లాల్సిన అవసరం లేదు. విశాఖపట్నంలోనే పరిష్కారం లభించనుంది. ఉద్యోగ నియామకాలకు సంబంధించిన రైల్వే బోర్డు ఏర్పాటుకు కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇదీ నేపథ్యం..: విశాఖ కేంద్రంగా ప్రత్యేక జోన్ ఇస్తామని ఐదేళ్ల క్రితం ప్రధాని మోదీ ప్రకటించారు. నెల రోజుల క్రితం (జనవరి 8న) జోన్ ప్రధాన కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జోన్ ఏర్పాటులో భాగంగా 130 ఏళ్లుగా నడుస్తున్న వాల్తేరు డివిజన్‌ను రద్దు చేస్తున్నట్టు చాలాకాలం క్రితమే కేంద్రం ప్రకటించింది. దేశంలో అత్యధిక ఆదాయం సమకూర్చే పది డివిజన్లలో వాల్తేరు ఒకటి. ఏడాదికి రూ.10 వేల కోట్లకు పైగా ఆదాయం వస్తుంది. దీనిని రద్దు చేస్తే విశాఖ జోన్‌కే అర్థం ఉండదని, ఆ డివిజన్ లేకుండా జోన్ అవసరం లేదని ఈ ప్రాంత ప్రజలు ఆందోళనలు చేశారు. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర పార్లమెంటు సభ్యులు కేంద్రంపై ఒత్తిడి పెంచారు. విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, శ్రీకాకుళం ఎంపీ, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, మరోవైపు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ వాల్తేరు డివిజన్ ఉండాలని పట్టుబట్టారు. దీంతో ఎట్టకేలకు కేబినెట్ నిర్ణయాన్ని పక్కనపెట్టి రైల్వే బోర్డు ఇంకో నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం వాల్తేరు డివిజన్ కొనసాగిస్తామని చెబుతూ, దానిని ఇకపై 'విశాఖ డివిజన్'గా వ్యవహరిస్తామని వెల్లడించింది. కుదింపులు.. పొడిగింపులు..: వాల్తేరు రైల్వే డివిజన్ 1893లో ఏర్పాటైంది. దీని పరిధిలో దువ్వాడ-విశాఖపట్నం-పలాస మెయిన్‌లైన్ 213 కిలోమీటర్ల మేర ఉంది. ఆర్‌వీ లైన్‌గా వ్యవహరించే రాయగడ-విజయనగరం-సింగాపురం రోడ్-తేరుబడి మార్గం 137 కిలోమీటర్లు, కేకే లైన్‌గా వ్యవహరించే కొత్తవలస-కిరండూల్ మార్గం పొడవు 446 కిలోమీటర్లు, కేఆర్ లైన్‌గా వ్యవహరించే కొరాపుట్-రాయగడ మార్గం 164 కి.మీ, ఇవి కాకుండా కొత్తవలస-సింహాచలం 22 కి.మీ, బొబ్బిలి-సాలూరు 18కి.మీ, నౌపడ-గుణుపూర్ లైన్ 90 కి.మీ... కలిపి మొత్తం 1,052 కి.మీ. రైల్వే లైన్ వాల్తేరు డివిజన్‌లో ఉంది. ఇందులో కొత్తవలస-కిరండూల్, కూనేరు-తెరువలి జంక్షన్, సింగాపూర్ రోడ్-కోరాపుట్ జంక్షన్, పర్లాకిమిడి-గుణుపూర్ మార్గాలను...సుమారు 680 కి.మీ. లైన్‌ను తీసుకువెళ్లి కొత్తగా ఒడిశాలో ఏర్పాటుచేసిన రాయగడ డివిజన్‌లో కలిపేశారు. ఇది తూర్పు కోస్తాజోన్‌లో ఉంటుంది. మిగిలిన ప్రాంతాలతో వాల్తేరు డివిజన్ 410 కి.మీ.కు కుదించుకు పోయింది. దీనిని విశాఖపట్నం డివిజన్‌గా వ్యవహరిస్తారు.

విశాఖ డివిజన్‌లో...

పలాస-విశాఖపట్నం-దువ్వాడ కూనేరు-విజయనగరం నౌపడ జంక్షన్-పర్లాకిమిడి బొబ్బిలి జంక్షన్-సాలూరు సింహాచలం నార్త్- దువ్వాడ బైపాస్ వడ్లపూడి-దువ్వాడ-విశాఖపట్నం స్టీల్‌ప్లాంటు-జగ్గయ్యపాలెం కుదించినా.. కలిసి వచ్చే నిర్ణయమే దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో గుంతకల్లు రైల్వే డివిజన్ కొంతమేర కోతకు గురైంది. ఈ డివిజన్‌లోని రాయచూరు-నాల్వార్ రైల్వే సెక్షన్ సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌లోకి (సౌత్ సెంట్రల్) కొత్తగా మారింది. రాయచూరు-నాల్వార్ సెక్షన్‌కు గుంతకల్లు డివిజన్‌లో 107.58 కిలోమీటర్ల లైన్, 12 రైల్వే స్టేషన్లు ఉన్నాయి. కాగా, గతంలో గుంటూరు రైల్వే డివిజన్, హుబ్లీ డివిజన్ల ఏర్పాటు సందర్భంగా కూడా గుంతకల్లు రైల్వే డివిజన్‌కు కోత వేశారు. గుంతకల్లు రైల్వే డివిజన్ సౌత్ సెంట్రల్ రైల్వేలో ఉన్నప్పుడు సికింద్రాబాద్, విజయవాడ తర్వాత పెద్ద విస్తీర్ణం కలిగిన మూడో డివిజన్ ఇదే. జోన్ మార్పు కారణంగా గుంతకల్లు రైల్వే డివిజన్ కుదింపునకు గురైంది. అయినా, కొన్ని ఉపయోగాలు ఉన్నాయి. సౌత్ కోస్టు రైల్వే జోన్ ఏర్పాటు వల్ల విశాఖపట్టణం-విజయవాడ-గుంతకల్లు రైల్వే డివిజన్ల మధ్య కనెక్టివిటీ, ట్రాఫిక్ పెరుగుతుంది. దీని వల్ల రాష్ట్ర రాజధానికి రైళ్లు లేక ఇబ్బందిపడుతున్న గుంతకల్లు రైల్వే డివిజన్ ప్రయాణికులకు, ముఖ్యంగా రాయలసీమ ప్రజలకు మేలు జరగనుంది. రాష్ట్ర రాజధానికి వెళ్లేందుకు అమరావతి, ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ మినహా రోజువారీ ఎక్స్‌ప్రెసలు లేక ఇబ్బందులు పడుతున్న సీమ ప్రజలకు కష్టాలు తీరే అవకాశాలు ఉన్నాయి. గతంలో రద్దయిన యశ్వంతపూర్-విజయవాడ పాసింజరుతోపాటు, మరిన్ని రైళ్లు వచ్చే అవకాశం ఉంది.

'అమరావతి'కి హారతి..

దక్షిణ కోస్తా రైల్వే డివిజన్ల పునర్విభజనలో భాగంగా విజయవాడ డివిజన్‌లో మార్పులు జరగనున్నాయి. విజయవాడ డివిజన్‌ను నౌపడ వరకు పొడి గిస్తూ పాత డీపీఆర్‌లో పొందుపరిచారు. తాజాగా విశాఖ డివిజన్‌ను (కొన్ని కుదింపులతో పూర్వ వాల్తేరు డివిజన్) ప్రకటించడం వల్ల తిరిగి దువ్వాడ వరకు విజయవాడ డివిజన్ (పాత రూట్) పరిమితం కానుంది. అమరావతి రైల్వే లైన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న కొండపల్లి-మోటుమర్రి వరకు ఉన్న 65 కిలోమీటర్ల రైల్వేలైన్‌ను విజయవాడ డివిజన్‌లో కలపనున్నారు. రాజధానిగా ఉండే అమరావతిలో నూతన రైల్వేలైన్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో ఉండటం సరికాదన్న ఉద్దేశంతో క